# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 7

సోమవారం, జూన్ 26, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రెండ్రోజులు మొస్తరు నుంచి భారీ వర్షాలు

**ఒకట్రెండు చోట్ల అతిభారీ వర్షాలకు అవకాశం**

**వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం**

**హైదరాబాద్:** వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది సముద్రమట్టం నుంచి 7.6 కి.మీ. ఎత్తువరకు విస్తరించి - మిగతా 2వ పేజీలో

## ఉప్పల్‌లో తిప్పలుండవ్



- రింగ్‌రోడ్డులో ఆకాశ నడక మార్గం సిద్ధం..
- స్కైవాక్‌ను నేడు ప్రారంభించనున్న కేటీఆర్



## మేం అధికారంలోకి వస్తే

# ధరణి బంద్!

**బీఆర్ఎస్ కాదు.. భ్రష్టాచార్ రాక్షసుల సమితి.. ప్రజా, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపాలి**

- బీజేపీ మాత్రమే ప్రజల కోసం పనిచేస్తోంది
- ప్రపంచ దేశాలు ప్రధాని మోదీని హీరో అంటున్నాయి..
- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది
- తొమ్మిదేళ్లలో ఎంతో చేశాం.. బీజేపీ వస్తే మార్పులు

**నాగర్‌కర్నూల్, జూన్ 25 (వాయిస్ టుడే):** ధరణి పోర్టల్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం రైతుల భూములను గుంజుకుంటోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. రాష్ట్రంలో రైతులను వేధింపులకు గురిచేసేందుకే ఈ పోర్టల్‌ను తెచ్చారని.. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌తో పాటు బీఆర్ఎస్ పోర్టల్ కూడా బంద్ అవుతుందని చెప్పారు. తన కుటుంబాన్ని కాపాడుకునేందుకే బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ కొత్తరాగం ఎత్తుకున్నారని విమర్శించారు. పేరు మారినంత మాత్రాన వారి గుణం మారదని, 'ఆ పార్టీ బీఆర్ఎస్ కాదు.. భ్రష్టాచార్ రాక్షసుల సమితి' అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పీఎం ఆవాస్ యోజన కింద మంజూరు చేసిన ఇళ్లలోనూ కేసీఆర్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని, ప్రజా, రైతు వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం 'నవ సంకల్ప బహిరంగ సభ'లో ఆయన మాట్లాడారు.

**విపక్షాల ప్రయాస ఫొటో సెషన్లకే పరిమితం**

దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఏకమవుతున్నాయని, వారి ప్రయాస అంతా ఫొటో సెషన్లకే పరిమితమవుతుందని నడ్డా విమర్శించారు. కాంగ్రెస్‌తో పాటు ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, టీఎంసీ, ఠాక్రే పార్టీలన్నీ తమ కుటుంబాలను కాపాడుకునేందుకే తహతహలాడుతు న్నాయని, ఒక్క బీజేపీ మాత్రమే దేశ ప్రజల హితం కోసం పనిచేస్తోందని చెప్పారు. మోదీ చేసిన అభివృద్ధిపై విమర్శలు చేయలేకనే, ఆయన కులం పేరుతో చాయ్‌వాలా అంటూ విపక్షాలు అక్కసు వెళ్లగక్కుతున్నాయని అన్నారు. ప్రధాని మోదీ మాత్రం విషాన్ని మింగినట్టుగా విమర్శలను మింగుతూ నిరంతరం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నారని చెప్పారు.

**మోదీ ముందుచూపుతో ఆర్థిక వ్యవస్థ పటిష్టం**

కరోనా సంక్షోభం, ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితులను సైతం తట్టుకుని మోదీ ముందు చూపుతో దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపర్చారని నడ్డా చెప్పారు. ప్రపంచంలో పదో స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను నేడు ఐదో స్థానంలో నిలిపారని అన్నారు. గతంలో దేశంలో 28 శాతం ఉన్న పేదరికం, మోదీ ప్రభుత్వ పథకాల ఫలితంగా 10 శాతానికి తగ్గిందని వివరించారు. గతంలో 97 శాతం మొబైల్ ఫోన్లను విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లమని, ఇప్పుడు 97 శాతం ఫోన్లు దేశంలోనే తయారవుతున్నాయని తెలిపారు. 'దునియా మే మోదీ ఈజ్ ది బాస్, యువర్ హీరో, గ్లోబల్ లీడర్' అంటూ మోదీని ప్రపంచ నేతలు కొనియాడుతున్నారని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని - మిగతా 2వ పేజీలో

## కట్టుతప్పితే చర్యలే.. రాష్ట్ర బీజేపీ నేతలకు నడ్డా స్పష్టీకరణ

- బీఆర్ఎస్‌పై రాజీలేని పోరు!
- గెలుపే లక్ష్యంగా ఐకమత్యంతో ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు
- రాష్ట్ర పార్టీలో సమష్టి నిర్ణయాలు కొరవడ్డాయన్న నేతలు
- సీనియర్ నేతలను సంప్రదించడం లేదంటూ ఫిర్యాదు

2లో

## మోదీ పాలనపై చర్చించాం

నడ్డాతో భేటీ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్

2లో

## ఈటల, రాజగోపాల్ రెడ్డి చూపు

# కాంగ్రెస్ వైపు?





- బీఆర్ఎస్ పట్ల బీజేపీ వైఖరి మారిందనుస్?
- అమిత్ షాను నేరుగా స్పష్టత కోరిన నేతలు
- కేసీఆర్ ను గద్దె దించాలన్న లక్ష్యంతోనే
- తాము బీజేపీలో చేరామని స్పష్టీకరణ
- ఆ దిశగా అధిష్ఠానం చర్యలు లేకపోతే
- తమ దారి తాము చూసుకోవాలనే యోచన
- ఆదివారం తెలంగాణకు నడ్డా వచ్చినా
- ఢిల్లీలోనే ఉండిపోయిన ఇద్దరు నేతలు

**హైదరాబాద్, జూన్ 25 (వాయిస్ టుడే):** తెలంగాణలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌తో అవగాహన కుదిరిందన్న ప్రచారం.. బీజేపీపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్ పట్ల, ప్రత్యేకించి సీఎం కేసీఆర్ కుటుంబం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందన్న సంకేతాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. దీంతో కేసీఆర్ తో వైరంతో బీజేపీలో చేరి, కేంద్ర ప్రభుత్వం ద్వారా తమ ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నవారు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్ని ఎదుర్కొంటు న్నారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ మంత్రి, ప్రస్తుత - మిగతా 2వ పేజీలో

## ఢిల్లీ చేరుకున్న పొంగులేటి, జూపల్లి



- నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఖర్గే, రాహుల్‌తో సమావేశం
- ఈ భేటీలోనే పార్టీ నేతలకు రాహుల్ దిశానిర్దేశం చేసే అవకాశం

**హైదరాబాద్, జూన్ 25 (వాయిస్ టుడే):** బీఆర్ఎస్ అసంతృప్త నేతలైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో వారిద్దరూ తమ ముఖ్య అనుచరులతో కలిసి ఏఐసీసీ - మిగతా 2వ పేజీలో



## కేసీఆర్ చేతిలో నలిగిపోతున్న రాష్ట్రం: భట్టి

- కేసీఆర్ చేతిలో పడి రాష్ట్రం మొత్తం నలిగిపోతోందని.. ధరణి పేరుతో రాష్ట్రంలో నడుస్తున్న అతిపెద్ద ల్యాండ్ మాఫియా కారణంగా రైతులు భూములు కోల్పోతున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తంచేశారు.

2లో



## 10 లక్షల జనాభాకు ఓ మెడికల్ కాలేజీ

- 10 లక్షల జనాభా కలిగిన ప్రాంతంలో కొత్త మెడికల్ కాలేజీ స్థాపన కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే ఆ ప్రాంతంలో ఎలాంటి మెడికల్ కాలేజీ ఉనికిలో ఉండకూడదని పేర్కొంది.

2లో



## నేటి నుంచి 'రైతుబంధు'

- రైతుబంధు సొమ్మును ప్రభుత్వం సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. 70 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందుతుందని వెల్లడిం చింది. అలాగే నాలుగు లక్షల ఎకరాలు న్న లక్షన్నర మంది పోడు రైతులకు కూడా ఈసారి రైతుబంధు జమ చేస్తారు.

2లో

# అభివృద్ధి నమూనాతోనే మళ్లీ అధికారంలోకి

**సీఎం కేసీఆర్ సమర్థ పాలనతో హ్యాట్రిక్ విజయం.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, జూన్ 25 (వాయిస్ టుడే):** సమ్మిళిత, సమీకృత, సమతుల్యతతో కూడిన తెలంగాణ అభివృద్ధి నమూనానే రాష్ట్రంలో తమను వరుసగా మూడోసారి అధికారంలోకి తీసుకు వస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు అన్నారు. ఢిల్లీలో జరిగిన రెండు రోజుల పర్యటన సందర్భంగా మంత్రి కేటీఆర్ వివిధ అంశాలపై బీఆర్ఎస్ వైఖరిని వెల్లడించారు. జాతీయ మీడియాతో తన అభిప్రాయాలను పంచుకుంటూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాత్రమే సమర్థ పాలన అందిస్తారన్న విషయాన్ని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారం కోసం



అర్రులు చాస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా తెలంగాణతో పోటీ పడే నమూనా ఎక్కడా లేదన్నారు. గుజరాత్ మోడల్‌కు కాలం చెల్లిన నేపథ్యంలో సుపరిపాలన నమూనాతో దక్షిణాది రాష్ట్రాల్లో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టిస్తారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో 90 నుంచి వంద స్థానాలు సాధిస్తామన్నారు.

**ఐటీ రంగంలో మేటి:** తనవల్లే హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి కేటీఆర్ ఖండించారు. ఐటీ రంగంలో గడి చిన రెండేళ్లలో హైదరాబాద్‌లో 4.50 లక్షల ఉద్యోగాల కల్పన జరగ్గా, బెంగళూరులో కేవలం 1.46 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. కేవలం హైదరాబాద్‌పైనే బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందనే విమర్శను ఖండిస్తూ.. రాష్ట్రంలో సాధించిన ప్రగతికి



## రోడ్డు మార్గంలో నేడు మహారాష్ట్రకు..

**బీఆర్ఎస్‌కు కొత్త ఊపు లక్ష్యంగా కేసీఆర్ పర్యటన**

- 500 వాహనాలతో కూడిన కాన్వాయ్.. 2 రోజుల పాటు
- వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు
- పండరీపూర్‌లో సభ
- సీఎం వెంట మంత్రులు, నేతలు

**హైదరాబాద్, జూన్ 25 (వాయిస్ టుడే):** మహారాష్ట్రలోనూ భారత్ రాష్ట్ర సమితి బలోపేతానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న పార్టీ అధినేత, సీఎం రెండు రోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించనున్నారు. సోమవారం రోడ్డు మార్గంలో భారీ కాన్వాయ్‌తో - మిగతా 2వ పేజీలో

## సీఎం ప్రజలను కలవనక్కర్లేదా?



- కేటీఆర్ ట్వీట్‌పై సీపీఐ నేత సురవరం విస్మయం
- వైఎస్సార్, పీవీ వంటివారే ప్రజలను కలిశారని హితబోధ

**హైదరాబాద్:** సీఎం కేసీఆర్ ప్రజలను కలవనక్కర్లేదని (ప్రజా దర్బార్), ప్రభుత్వ యంత్రాంగం పనిచేయకపోతేనే సీఎం కలవాలని అన్నట్లుగా కేటీఆర్ చేసిన ట్వీట్‌పై సీపీఐ జాతీయ నేత సురవరం - 2లో

## కుర్చీ కదులుతుందనే ఢిల్లీలో ప్రదక్షిణలు



- ఐటీదాడుల నేపథ్యంలోనే వెళ్లారన్న రేవంత్
- కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ, బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్:** కుటుంబ కుర్చీ కదులుతుం దనే భయంతోనే రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఢిల్లీ - 2లో

# దళితబంధుకు దరఖాస్తు ఎలా?

**రెండో విడత అమలుకు అనుమతులు వచ్చినా అధికారుల్లో అస్పష్టతే**

- లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల జోక్యంపై ఇప్పటికే హైకోర్టు ఆక్షేపణ
- మరోవైపు లబ్ధిదారుల నుంచి వసూళ్లపై సీఎం ఆగ్రహం
- అయినప్పటికీ పాతవిధానంలోనే అర్హుల ఎంపికకు ఉత్తర్వులు
- అక్రమాలకు దారితీస్తుందని విమర్శలు




**హైదరాబాద్:** దళితబంధు పథకం రెండో విడత అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో ఆశావహుల్లో ఉత్సాహం రెట్టించింది. ఈ పథకం కింద 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభు త్వం రూ.17,700 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిన ప్పటికీ.. పథకం అమలుకు మార్గదర్శకాలు జారీ చేయకపోవ డంతో ఎంపిక ప్రక్రియ ముందుకు సాగలేదు. కాగా, ఈ ఏడాది కూడా ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు కేటాయించింది. ఈ క్రమంలో తాజాగా నియోజకవర్గస్థాయిలో పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ.. తదితరాలకు సంబంధించి అనుమతులిస్తూ ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా శని వారం ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలంటూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఈ పథకానికి ఎస్సీ కుటుంబాలను గుర్తించి వారి అర్హతను నిర్ధారిం చాలని ఉత్తర్వుల్లో తెలిపినప్పటికీ అధికారుల్లో మాత్రం స్పష్టత లేదని తెలుస్తోంది.

**ఎంపికపై స్పష్టత కరువు..!:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం దళితబంధు - మిగతా 2వ పేజీలో

# భూమి మున్సిపాలిటీకి రాసిస్తా

**ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కూతురు తుల్జాభవానీరెడ్డి**

**చేర్యాల (సిద్దిపేట):** తన తండ్రి తప్పు చేశారని, ఊరు భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేశాడని, ఆ భూమి చేర్యాల మున్సిపాలిటీ, ఆసుపత్రికి రాసిస్తానని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కూతురు తుల్జాభవానీరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు మత్తడి వద్ద సర్వే నెంబర్ 1402లో తన పేర ఉన్న 1,270 గజాల స్థలం వద్దకు వచ్చిన ఆమె.. స్థలం చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీని ధ్వంసం చేశారు. అనంతరం ఆ స్థలంలో 'నా తండ్రి ఊరి భూమి కబ్జా చేసి నా పేరు న రిజిస్ట్రేషన్ చేసినందుకు నేను చేర్యాల ప్రజలను క్షమించమని అడుగుతున్నాను. నా తండ్రి నా పేరున పెట్టిన యావదాస్తి చేర్యాల మున్సిపాలిటీకి, చేర్యాల హాస్పిటల్‌కి రిజిస్ట్రేషన్ చేస్తున్నాను'అని నోటీసు బోర్డు ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. 'పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు మత్తడి వద్ద ఉన్న ఊరి స్థలాన్ని మా నాన్న నా పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. అది తప్పు.. అందుకు చేర్యాల ప్రజలకు



క్షమాపణ చెబుతున్నాను. ఆ స్థలం విషయంలో ఇకపై ఎలాంటి సమస్యలు రాకుండా కోర్టు ద్వారా మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేసి కలెక్టర్‌కి పత్రాలు అందిస్తా' అని తెలిపారు. కాగా, ఆ స్థలం మీ పేర రిజిస్ట్రేషన్ అయ్యి మూడేళ్లు గడిచిన తర్వాత వచ్చి తప్పు జరిగిందంటున్నారు.. ఇన్ని రోజులు ఎందుకు స్పందించలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు తుల్జాభవానీరెడ్డి సమాధానం చెప్పకుండానే వెళ్లిపోయారు.

**అది పట్టా భూమి.. కూతురు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా..:** పెద్ద చెరువు మత్తడి స్థలం కబ్జా చేశాననడం అవాస్తవమని, అది పట్టా భూమి - మిగతా 2వ పేజీలో

## రోడ్డు మార్గంలో నేడు మహారాష్ట్రకు..

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరి వెళ్లనున్న సీఎం..తిరుగు ప్రయాణంలో ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. కేసీఆర్ పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మాజీ ఎంపీ వేణుగోపాలచారి.. మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలతో కలిసి సమన్వయం చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే శంకరన్న దోండ్గే, బీఆర్ఎస్ కిసాన్ సెల్ మహారాష్ట్ర శాఖ కన్వీనర్ మాణిక్ కదమ్ పర్యవేక్షిస్తున్నారు.

**పండరీపూర్, తుల్జాపూర్‌లో ప్రత్యేక పూజలు:** షోలాపూర్‌లో రాత్రి బస అనం తరం మంగళవారం ఉదయం స్థానికంగా అధిక సంఖ్యలో ఉండే తెలుగు ప్రజలతో పాటు వివిధ రంగాలు, వర్గాలకు చెందిన ప్రతినిధులతో కేసీఆర్ భేటీ అవుతారు. అనంతరం పండరీపూర్ పట్టణానికి చేరు కుని శ్రీ విఠల రుక్మిణీ మందిర్‌లో ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత స్థానికంగా జరిగే బీఆర్ఎస్ సభలో ఎన్‌సీపీ దివంగత ఎమ్మె ల్యే భరత్ భాల్కే కుమారుడు భగీరథ్ భాల్కే .. కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరతారు. మధ్యాహ్నానికి తుల్జాపూర్ చేరుకుని భవానీ మాత మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అక్కడికి సమీపంలోని ఉస్మానా బాద్ (దారాశివ్) ఎయిర్‌పోర్టుకు చేరు కుని, ప్రత్యేక విమానంలో మంగళ వారం సాయంత్రానికి హైదరాబాద్‌కు వస్తారు.





# బీజేపీ వస్తే ధరణి బంద్!

(మొదటి పేజీ తరువాయి)

నడ్డా చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 65 ఏళ్లలో చేయలేని పనులను కేవలం తొమ్మిదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిందని చెప్పారు. తెలంగాణలో 65 ఏళ్లలో మొత్తం 2,500 కి.మీ. మేర జాతీయ రహదారులు వేస్తే, బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలోనే 2,500 కి.మీ రహదారులను నిర్మించామని తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీ చేతుల మీదుగా రాష్ట్రంలో రూ.11 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించామంటూ గుర్తు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరించడంతో పాటు కొత్తగా ఎంఎంటీఎస్ రైళ్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి, విశాఖలకు రెండు వందే భారత్ రైళ్లను నడిపిస్తున్నట్టు వివరించారు. హైదరాబాద్- నల్లగొండ, హైదరాబాద్-వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్లు, రాష్ట్రానికి మెగా టెక్స్‌టైల్ పార్క్ మంజూరు చేశామని చెప్పారు. రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుందని గుర్తుచేశారు. తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రాష్ట్రంలో బీజేపీ పాలన వస్తే ఇంకా ఎన్ని మార్పులు ఉంటాయో ఆలోచించాలని కోరారు.

### పోరాటవీరుడు నడ్డా: బండి

పదిహేనేళ్ల చిరుప్రాయంలోనే దేశంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు జేపీ నడ్డా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ పేరుతో పోరాడుతూ బీజేపీని ప్రతి గడపకు చేర్చి ప్రపంచంలోనే శక్తివంతమైన పార్టీగా తీర్చిదిద్దారని చెప్పారు. నాగర్‌కర్నూల్‌లో బీజేపీ ఎక్కడుందీ.. అని అంటున్న వాళ్లకు ఇక్కడికి వచ్చిన జనసందోహాన్ని చూపించాలని అన్నారు. సభలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, మహేంద్రనాథ్ పాండే, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, నేతలు జితేందర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కట్టుతప్పితే చర్యలే

**హైదరాబాద్/శంషాబాద్:** అధికార బీఆర్ఎస్‌తో ఎలాంటి రాజీ లేదని, ఆ పార్టీపై రాజకీయంగా తీవ్రస్థాయిలో పోరాడి ఓడించేందుకు సిద్ధం కావాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పిలుపునిచ్చారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా ఉంటూ తెలంగాణలో అధికార సాధనే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగాలంటూ దిశానిర్దేశం చేశారు. పార్టీకి నష్టం కలిగించేలా, క్రమశిక్షణను ఉల్లంఘించేలా ఎవరు వ్యవహరించినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్‌కు చేరుకున్న నడ్డాకు.. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.కె.లక్ష్మణ్, ఇతర నేతలు స్వాగతం పలికారు. అనంతరం నోవాటెల్ హోటల్‌లో భోజనం చేసినపుడు, ఆ తర్వాత.. కిషన్‌రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌తో పాటు ముఖ్య నేతలు పొంగు లేటి సుధాకర్‌రెడ్డి, విజయశాంతి, డా.వివేక్ వెంకస్వామి, ఎం.రఘునందన్‌రావు, తదితరులతో నడ్డా సమావేశమ య్యారు. కాగా రఘునందన్, వివేక్, విజయశాంతి, తదితరు లతో ఆయన విడివిడిగానూ మాట్లాడారని వెల్లడించాయి.

**నేతలు సమైక్యంగా లేరనే సంకేతాలు వెళుతున్నాయి..**

విశ్వసనీయ సమాచారం మేరకు.. ప్రస్తుతం రాష్ట్ర పార్టీలో ఏర్పడిన గందరగోళ పరిస్థితులతో నాయకులు సమైక్యంగా లేరనే సంకేతాలు ప్రజల్లోకి వెళుతున్నాయని కొందరు నాయకులు నడ్డా వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్టీలో సమష్టి నిర్ణయాలు కొరవడ్డాయని, కొందరు ముఖ్య నేతలు ఏకపక్ష నిర్ణయాలతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఒక నేత ఫిర్యాదు చేశారు.

## భూమి మున్సిపాలిటీకి రాసిస్తా

(మొదటి పేజీ తరువాయి)

అని గతంలో రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. ఆదివారం తన కూతురు పట్టణ కేంద్రానికి వచ్చి ఆ భూమి మున్సిపాలిటీకి రాసిస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. పెద్ద చెరువు మత్తడి నీరు పట్టణ కేంద్రంలోకి వచ్చి వ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆ భూమిని కొనుగోలు చేశానని చెప్పారు. కొంత భూమిని కాల్వకు అప్పగించి, మిగతా భూమిని తన కూతురు, మరో ఇద్దరి పేరిట రిజిస్ట్రేషన్ చేసిన మాట వాస్తవం అని అన్నారు. దీనిపై గతంలోనే కొందరు కబ్జా అని ఆరోపిస్తే రెవెన్యూ అధికారులు పట్టా భూమి అని ధ్రువీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఏది ఏమైనా తన కూతురు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని, తనను రాజకీయంగా ఎదుర్కోలేని కొందరు కూతురును అడ్డుపెట్టుకుని కుట్రలు చేస్తున్నారని చెప్పారు. కుట్రలను ప్రజలు గమనించాలని కోరారు.

## దళితబంధుకు దరఖాస్తు ఎలా?

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ.. ప్రత్యే కంగా దళితబంధు పోర్టల్‌ను రూపొం దించింది. దీంతోపాటు మొబైల్ యాప్‌ను కూడా త యారు చేయించిన ప్రభుత్వం.. పథకం అమలులో పారదర్శ కత కోసం లబ్ధిదారుల వివరాలు, యూనిట్ల ఏర్పాటు, పథ కం పురోగతి తదితరాలన్నీ పోర్టల్, యాప్‌ల ద్వారానే నిర్వ హించనుంది. ఈ అంశాలన్నీ తాజాగా జారీ చేసిన ఉత్తర్వు ల్లో పేర్కొన్నప్పటికీ లబ్ధిదారుల ఎంపికపైన మాత్రం ఉత్తర్వుల్లో వివరణ ఏమీ లేదని చెపుతున్నారు. నియోజకవర్గస్థాయిలో ప్రజాప్రతినిధి సహకారంతో ఎస్సీ కుటుం బాలను గుర్తించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే ఉండ డంతో ఆయన సహకారంతో అర్హులను ఎంపిక చేసే వీలుంటుంది. కానీ క్షేత్రస్థా యి నుంచి దరఖాస్తులు స్వీకరించాలా? లేక ఎమ్మెల్యే సూచించిన పేర్లతో కూడిన జాబితాను ఆమోదించాలా? అనే అంశాన్ని అధికారులు తేల్చుకోలేకపోతు న్నారని సమాచారం.

**వసూళ్లపర్వం బహిరంగమే..:** దళిత బంధు పథకంలో పెద్ద ఎత్తున వసూళ్లు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో లబ్ధిదారు నుంచి పెద్ద మొత్తం లోనే డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇందుకు సంబంధించి పూర్తి సమా చారం తన వద్ద ఉందంటూ ముఖ్య మంత్రి సైతం హెచ్చరించారు.

## ఢిల్లీ చేరుకున్న పొంగులేటి, జూపల్లి

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీని కలవనున్నారు. ఇందుకోసం ఆదివారం రాత్రి 9 గంటలకు వారు ఢిల్లీ చేరుకున్నారు. ఈ కార్యక్రమం కోసం నలుగురు ఏఐసీసీ ఇన్‌చార్జీలతోపాటు 22 మంది రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఆహ్వానం అందింది. దీంతో చాలా మంది నాయకులు ఆదివారం రాత్రే ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. మరికొందరు సోమవారం ఉదయం చేరుకో నున్నారు. పొంగులేటి, జూపల్లి బృందంతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, పార్టీ ముఖ్య నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జానారెడ్డి, వి. హనుమంతరావు, రేణుకాచౌదరి, జీవన్‌రెడ్డి, నాగం జనార్దన్‌రెడ్డి, బలరాం నాయక్, శ్రీధర్‌బాబు, మధుయాష్కీ గౌడ్, దామోదర రాజనర్సింహ, పోదెం వీరయ్య, జగ్గారెడ్డి, మల్లు రవి, మహేశ్‌కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ, సుదర్శన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు సంపత్‌కుమార్, చిన్నారెడ్డి, రోహిత్ చౌదరి, పీసీ విష్ణునాథ్, మన్సూర్ అలీఖాన్, వంశీచందర్‌రెడ్డిలను ఢిల్లీకి రావాల్సిందిగా ఆహ్వానం అందింది. వారిలో 20 మందికిపైగా నేతలు ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలిసింది. పొంగులేటి, జూపల్లి వెంట పాయం వెంకటేశ్వర్లు, మువ్వా విజయ్‌బాబు, బానోతు విజయాబాయి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, మేఘారెడ్డి తదితరులు వెళ్లనున్నట్లు తెలిసింది. వీరంతా ఖర్గే, రాహుల్ గాంధీని కలసి తెలంగాణ రాజకీయాలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలోనే ఖమ్మంలో పొంగులేటి బృందం పార్టీలో చేరిక, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించాల్సిన బహిరంగ సభ తేదీలు కూడా ఖరారు కానున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

**ఆట మొదలవుతోంది: పొంగులేటి**

ఆదివారం రాత్రి ఢిల్లీ ఎయిర్‌పోర్టు వద్ద పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చబోతున్నామని వ్యాఖ్యానించారు. ఆట మొదలవుతోందని.. ఆటను పర్‌ఫెక్ట్‌గా ఆడబోతున్నామంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యం నెరవేరలేదని ప్రజలు భావిస్తున్నారని... ఇప్పుడు రాజకీయ పునరేకీకరణ జరుగుతోందని పొంగులేటి పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా సహా 4-5 జిల్లాల నుంచి నేతలం కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలకు వచ్చామని చెప్పారు. ఇతర పార్టీల నేతలు, ఇతర ప్రాంతాల నేతలు సైతం పెద్ద ఎత్తున చేరబోతున్నారన్నారు. ఖర్గే, రాహుల్‌తో భేటీ అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసి అన్ని వివరాలు వెల్లడిస్తానని పొంగులేటి తెలిపారు.

## ఈటల, రాజగోపాల్ రెడ్డి చూపు కాంగ్రెస్ వైపు?

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలకంగా ఉన్నారు. పార్టీతో సంబంధం లేకుండా తమకంటూ వ్యక్తగతంగా ప్రజాదరణ ఉన్న ఈ ఇద్దరు బీజేపీలోకి వెళ్లినప్పటి నుంచి కొంత ఇబ్బందికర పరస్థితులనే ఎదుర్కొంటున్నారు. పార్టీలో తమకు ప్రాధాన్యం దక్కడంలేదన్న భావనలో ఉన్నారు. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలతో వీరి అసంతృప్తి మరింత పెరిగింది. దీంతో ఇద్దరు నేతలు ఢిల్లీకి వెళ్లి.. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. కానీ, ఈ సందర్భంగా అమిత్ షా వద్ద నుంచి వచ్చిన సమాధానం వారిని మరింత కన్ఫ్యూజన్ కు గురి చేసినట్లు తెలుస్తోంది.

**కేసీఆర్‌ను గద్దె దించడమే లక్ష్యం..**

ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో అమిత్ షా శని వారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబ అవినీతిపై చర్యలు తీసుకుంటారా? లేదా? అని ఈటల, రాజగోపాల్ సూటిగానే ప్రశ్నించినట్లు తెలిసింది. కేసీఆర్ ను గద్దె దించాలన్న లక్ష్యంతోనే తాము బీజేపీలో చేరామని, కానీ.. పార్టీ అడుగులు ఆ దిశగా పడటం లేదన్న అభిప్రాయానికి వచ్చినట్లు అమిత్ షాతో చెప్పారు. పైగా సొంత పార్టీలోనూ తమకే సరైన ప్రాధాన్యం దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు.. పార్టీ బలోపేతానికి సరైన చర్యలు తీసుకోకపోతే తమ దారి తాము చూసుకోవాల్సి వస్తుందని తేల్చి చెప్పారు. అయితే బీఆర్ఎస్ అవినీతి పై చర్యల విషయంలో కేంద్రానికి కూడా రెండో ఆలోచన లేదని అమిత్ షా చెప్పినట్లు తెలిసింది. అయితే సరైన సమయంలోనే ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. దీంతో కొంతకాలం పాటు వేచి చూడాలని ఇద్దరు నేతలు నిర్ణయిం చుకున్నట్లు సమాచారం. అమిత్ షాతో భేటీ తరువాత వారిద్దరూ రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి ప్రత్యేకంగా సమావేశమైనట్లు, సుదీర్ఘ మంతనాలు జరిపినట్లు సమాచారం. ఈ చర్చల్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం తెలంగాణకు వస్తున్నా.. తాము మాత్రం ఢిల్లీలోనే ఉండిపోవాలని నిర్ణయించారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో ఈటల, రాజగోపాల్రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## నేటి నుంచి రైతుబంధు సొమ్ములు జమ

**హైదరాబాద్:** ఈ వానాకాలం సీజన్‌కు సంబంధించిన రైతుబంధు సొమ్మును ప్రభుత్వం సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. మొత్తం 70 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందుతుందని వెల్లడించింది. అలాగే నాలుగు లక్షల ఎకరాలున్న లక్షన్నర మంది పోడు రైతులకు కూడా ఈసారి రైతుబంధు జమ చేస్తారు. ఈ సీజన్‌లో మొత్తం రూ.7,720.29 కోట్లు రైతులకు రైతుబంధు సొమ్ము అందజేస్తారు. పథకం అమలువల్ల ఈ సారి ప్రభుత్వంపై గతంలోకన్నా సుమారు రూ. 300 కోట్ల అదనపు భారం పడుతుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 11వ విడతతో కలిపి మొత్తం రైతుల ఖాతాల్లో రూ. 72,910 కోట్లు జమ అవుతుందని ఆయన పేర్కొన్నారు. పదో విడత వరకు రూ.65,190 కోట్లు జమ అయిందని తెలిపారు. ఎప్పటి మాదిరిగానే ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తామన్నారు. ఈసారి కొత్తగా రైతుబంధు సాయం తీసుకోనున్న రైతులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను తమ బ్యాంకు అకౌంటు వివరాలతో సంప్రదించాలన్నారు.

## రెండ్రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ఒడిశా, పశ్చిమబెంగాల్ తీర ప్రాంతంలో కొనసాగుతున్న ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వివరించింది. రానున్న రెండ్రోజులు రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదు కానున్నట్లు పేర్కొంది. కుమ్రంభీం-ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సైతం కురుస్తాయని అంచనా వేసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 0.9 సెం.మీ.వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 5.3 సెం.మీ.వర్షపాతం నమోదు కాగా, 51 శాతం లోటు వర్షపాతం ఉన్నట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

## ప్రొ.నాగేశ్వర్‌తో నడ్డా భేటీ

### 25 నిమిషాలు సాగిన సమావేశం

**హైదరాబాద్/గోల్కొండ:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం మధ్యా హ్నం టోలిచౌకిలో మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ, ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు ప్రొ ఫెసర్ కె.నాగేశ్వర్‌ను కలిశారు. బీజేపీ దేశవ్యాప్తంగా చేపడుతున్న 'సంపర్క్ సే సమర్థన్'లో భాగంగా ఈ భేటీ జరిగింది. షేక్‌పేట్ నాలా సమీపంలోని మాగ్నస్ అపార్ట్‌మెంట్‌లో నాగేశ్వర్ నివాసానికి వచ్చిన నడ్డా.. ఆయనతో 25 నిమిషాల పాటు సమావేశమ య్యారు. ఇరువురి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా మోదీ సర్కార్ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన ప్రగతి, గతంతో పోల్చితే వివిధ రంగాల్లో రాబట్టిన మంచి ఫలితాలను తెలియజేసేలా తయారు చేసిన పుస్తకాలను నాగేశ్వర్‌కు నడ్డా అందజేశారు. తాను కొంత వామపక్ష భావజాలంతో ప్రభావితమైనా, వాస్తవాల ప్రాతిపదికన వివిధ రంగాల్లో జరుగుతున్న పరిణామాలను విశ్లేషిస్తుంటానని నాగేశ్వర్ చెప్పినట్టు తెలిసింది. భేటీ అనంతరం నాగేశ్వర్ విలేకరులతో మాట్లాడారు.

## అభివృద్ధి నమూనాతోనే మళ్లీ అధికారంలోకి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి కేంద్రం 126 అవార్డులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఐదు పట్టణాల్లో ఐటీ హబ్‌లు ఏర్పాటు చేశామని, సాఫ్ట్‌వేర్ ఎగుమతులు రూ.2.41లక్షల కోట్లకు చేరాయని వివరించారు. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, ఉద్యోగాల కల్పన శరవేగంగా సాగుతోందని కేటీఆర్ అన్నారు.

## కుర్చీ కదులుతుందనే ఢిల్లీలో ప్రదక్షిణలు

(మొదటి పేజీ తరువాయి)

గల్లీల్లో ప్రదక్షిణలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలపై ఆదాయ పన్ను శాఖ దాడుల నేపథ్యంలోనే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని, కంటోన్మెంట్ రోడ్ల కోసమో, మెట్రో రైలు కోసమో, రాష్ట్ర ప్రయోజనాల కోసమో కాదని ఆయన వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు పలువురు ఆదివారం హైదరాబాద్‌లోని రేవంత్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణకు పట్టిన గులాబీ చీడను వదిలించే ఏకైక ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనేనని ధీమా వ్యక్తంచేశారు. ఢిల్లీలో ఎన్ని



ప్రదక్షిణలు చేసినా రాష్ట్ర గల్లీల్లో కేసీఆర్‌ను ఎవరూ నమ్మడం లేదన్నారు. రూ.100 కోట్ల లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై విచారణ జరిపిస్తోన్న మోదీ.. లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్‌పై ఎందుకు విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ-బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధ మని, అది ఎవరో అనుకుంటే తెగిపోయేది కాదని స్పష్టం చేశారు. నడ్డా, అమిత్‌షాలను కలిసి వచ్చిన బీజేపీ నేతలు భ్రమల నుంచి బయటకు రావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలన నుంచి తెలంగాణ విముక్తి కావాలంటే అందరూ కలిసి రావాలని కోరారు.

## సీఎం ప్రజలను కలవనక్కర్లేదా?

(మొదటి పేజీ తరువాయి)

సుధాకర్‌రెడ్డి విస్మయం వ్యక్తంచేశారు. మన అధికార యంత్రాంగం శక్తివంతమైనదే కానీ అనేక సందర్భాల్లో అది నిరంకుశమైనదని వ్యాఖ్యానించారు. సమస్యలు పరిష్కారం కాకుండా చట్టం పేరుతో ఇబ్బంది కూడా పెడతారని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని ప్రభుత్వ నిబంధనలు లోపభూయిష్టంగా ఉండి తీవ్రమైన అడ్డంకులు సృష్టిస్తాయని, అలాంటప్పుడు ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి? ఎవరు పరిష్కరిస్తారు? అని సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ప్రతి ఉత్తరానికి సమాధానం రాసేవారని, పీవీ నరసింహరావు ప్రధానిగా రోజూ ఉదయం గంట, గంటన్నర ప్రజలకు కేటాయించేవారని, ప్రతిరోజు కొన్ని వందల మందిని కలిసేవారని గుర్తు చేశారు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ వంటివారు ప్రజా ప్రతినిధులను, రాష్ట్రాల ప్రతినిధి వర్గాలను కలిసేవారన్నారు. "దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా ప్రజలను కలిసేవారు. ఎన్టీఆర్ నగర్ స్థలం విషయంలో మేం ఊరేగింపుగా సీఎం వైఎస్ఆర్ ఇంటికి వెళ్ళాం. ముప్పై నలభై మందిని మాత్రం లోపలికి పంపించారు. ఆయన దరఖాస్తు తీసుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కబురు చేశారు. 'ఆ భూమిని నివాస స్థలాల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, యజమానికి నష్టపరిహారాన్ని, మిగిలిన భూమిని ఇవ్వవచ్చు. ఆయనకు నచ్చ చెప్పి రాజీ చేద్దాం'అని సమస్యను పరిష్కారం చేశారు"అని గుర్తు చేశారు. మంత్రులు, సీఎం పరిష్కారం చేయగలిగిన ఇలాంటి అనేక సమస్యలు ఉంటాయని, పీఎం లేక సీఎం ప్రజలను కలవకుండా, బహిరంగ సభల్లో మాట్లాడితే చాలనుకుంటే వారే ప్రజలనుంచి వేరు పడిపోతారని హితవు పలికారు.

## 10 లక్షల జనాభాకు ఓ మెడికల్ కాలేజీ

**హైదరాబాద్:** 10 లక్షల జనాభా కలిగిన ప్రాంతంలో కొత్త మెడికల్ కాలేజీ స్థాపన కోసం దరఖాస్తు చేసుకోవచ్చని జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే ఆ ప్రాంతంలో ఎలాంటి మెడికల్ కాలేజీ ఉనికిలో ఉండకూడదని పేర్కొంది. కొత్త మెడికల్ కాలేజీ స్థాపన నిబంధనలు, ఎంబీబీఎస్‌లో సీట్ల పెంపుదలకు సంబంధించి ఎన్ఎంసీ తాజాగా ముసాయిదా మార్గదర్శకాలు జారీచేసింది. 2024-25 వైద్య విద్యా సంవత్సరం నుంచి ఇవి అమలులోకి వస్తాయని పేర్కొంది. కొత్త మెడికల్ కాలేజీలకు 50/100/150 సీట్ల వరకే అనుమతి ఇస్తామని, అంతకంటే ఎక్కువ సీట్లు కేటాయించబోమని పేర్కొంది.

## కేసీఆర్ చేతిలో నలిగిపోతున్న రాష్ట్రం

**సూర్యాపేట:** సీఎం కేసీఆర్ చేతిలో పడి రాష్ట్రం మొత్తం నలిగిపో తోందని.. ధరణి పేరుతో రాష్ట్రంలో నడుస్తున్న అతిపెద్ద ల్యాండ్ మాఫియా కారణంగా రైతులు భూములు కోల్పోతున్నారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తంచేశారు. పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో భాగంగా ఆదివారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ధరణి మాఫియా సూత్రధారి సోమేశ్‌కుమార్, పాత్రధారి కేసీఆర్ అని ఆరోపిం చారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను కొన్ని నిర్దిష్టమైన ప్రశ్నలు అడిగానని, అయితే వారు స్పష్టమైన సమాధానాలు చెప్పడం లేదని అన్నారు. 'మీరు నడిచే రోడ్డు.. పీల్చే గాలి మాదే' అంటూ వంకర మాటలు మాట్లాడుతున్నారని భట్టి దుయ్యబట్టారు.

## దళితబంధు కాదు.. ఎమ్మెల్యేల బంధు: షర్మిల

**హైదరాబాద్:** దళితబంధు పథకం ఎమ్మెల్యేల బంధులా మారిందని ఎన్నికల వేళ దళితుల పేరు చెప్పి ఎమ్మెల్యేలకు దోచిపెట్టే కుట్రకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తెగబడ్డారని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలరెడ్డి ఆరోపించారు. దళితబంధు పథకం ద్వారా ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని సాక్ష్యాధారాలు బయటపెట్టినా వారిపై సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలు శూన్యమని ఆదివారం ట్విట్టర్ వేదికగా ఆమె మండిపడ్డారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గానికి 11 వందల మంది లబ్ధిదారుల ద్వారా ఒక్కో ఎమ్మెల్యే సగం మేర కమీషన్లు తిన్నా రూ.55 కోట్లు దండుకున్నట్లేనని...ఆ లెక్కన 100 నియోజక వర్గాల లెక్కలు కడితే రూ.5,500 కోట్లు వెనకేసుకోవచ్చని ఆరోపించారు.

# మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు తథ్యం: ఎంపీ రవిచంద్ర

**మున్నూరుకాపు ప్రజాప్రతినిధులం ముఖ్యమంత్రి కేసీఆర్ ను త్వరలో కలుస్తం:ఎంపీ రవిచంద్ర**

**కేసీఆర్ మున్నూరుకాపులకు సముచిత గౌరవం ఇచ్చారు, ఇస్తున్నారు:ఎంపీ రవిచంద్ర**

**మున్నూరుకాపు సంఘం 33జిల్లా శాఖల అధ్యక్షులతో కొండా దేవయ్య ఆధ్వర్యంలో రవిచంద్ర నివాసంలో సమావేశం**



బంజారాహిల్స్: ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మున్నూరుకాపులకు సముచిత గౌరవం ఇచ్చారని,ఇస్తున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.గతంతో పోల్చిన పక్షంలో కేసీఆర్ ప్రభుత్వంలో మున్నూరుకాపులకు గౌరవప్రదమైన పదవులు లభించాయని, ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు కూడా తథ్యమన్నారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసంలో సంఘం 33జిల్లా శాఖల అధ్యక్షుల సమావేశం జరిగింది.సంఘం గౌరవాధ్యక్షులైన ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కేసీఆర్ గతంలోనే సానుకూలంగా స్పందించారన్నారు. తాను,మంత్రి గంగుల కమలాకర్,ఎంపీ కేశవరావుల ఆధ్వర్యంలో మున్నూరుకాపు ప్రజాప్రతినిధులను వెంట తీసుకుని కేసీఆర్ ను త్వరలో కలుస్తామని తెలిపారు.కార్పోరేషన్ ఏర్పాటుతో పాటు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాల్సిందిగా, మున్నూరుకాపు ప్రముఖులు పలువురికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తామని ఎంపీ రవిచంద్ర వివరించారు.

**కొండా దేవయ్య అధ్యక్షోపన్యాసం**

ఓకే కులం-ఓకే సంఘం గొడుగు కింద మనమందరం ఏకతాటిపై నడుద్దామన్నారు.ఐకమత్యమే బలమని, మరింత సంఘటితంగా ముందుకు సాగడం ద్వారా న్యాయమైన మన హక్కుల్ని సాధించుకుందామని చెప్పారు.మున్నూరుకాపుల సర్వతోముఖాభివృద్ధికి గాను ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతూ ఇటీవల తహశీల్దార్స్,కలెక్టర్స్ వినతి పత్రాలు అందజేసే కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే సానుకూల ప్రకటన చేస్తారని ఆశాభావంతో మున్నూరుకాపులు ఎదురుచూస్తున్నారన్నారు. సానుకూల ప్రకటన రానట్టయితే ముఖ్యమంత్రికి పెద్ద ఎత్తున ఉత్తరాల ద్వారా విజ్ఞప్తి చేస్తామని వివరించారు.ఈ సమావేశంలో సంఘం ప్రముఖులు చల్లా హరిశంకర్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల గాంధీ,పారా నాగేశ్వరరావు,ఊసా రఘు, వద్దిరాజు దేవేందర్, జిల్లా శాఖల అధ్యక్షులు వాసుదేవుల వెంకటనర్సయ్య,బాదినేని రాజేందర్,ఆర్వీ మహేందర్,ప్రకాష్ రావు, నాయకులు జెన్నాయికోడే జగన్మోహన్, హరీష్,వాసాల వెంకటేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, కొండా దేవయ్యలు సంఘం జిల్లా శాఖల అధ్యక్షులను శాలువాలతో సత్కరించారు.

## ఎన్‌హెచ్ఎంలో కింద పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్ను షరతులు పర్మినెంట్ చేయాలి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు నరసింహా**



ఉప్పల్,జూన్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి):- నేషనల్ హెల్త్ మిషన్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు నరసింహ,కార్యదర్శి శివాజీ అద్వర్యం లో ఉప్పల్ లో జరిగిందీ. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఈ క్రింది పలు సమస్యలను పరిష్కరించాలని, వారిని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం లో కింద పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్ను అందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని,ఉద్యోగుల సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఫిమేల్ ల్యాబ్ టెక్నీషియన్లకు వేతనం తో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని,ల్యాబ్ టెక్నీషియన్ అందరికి రిస్క్ అలవెన్స్ స్ చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి: మంత్రి గంగుల

కాచిగూడ: జిల్లా కేంద్రాలలో కూడా మ్యారేజ్ బ్యూరో కార్యక్రమాలతో పాటు నిరంతరం కుల సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని బీసీ సంక్షేమం సివిల్ సప్లై శాఖ మాత్యులు గంగుల కమలాకర్ అన్నారు,ఆదివారం కాచిగూడ తెలంగాణ భవన్ మ్యాడం అంజయ్య హాల్లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ నిర్వహించిన మ్యారేజ్ బ్యూరో కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్నూరు కాపులు మరియు బిసి కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు, మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రభుత్వ పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు, కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ట్రస్ట్ బోర్డ్ లో వివాదాలను త్వరలో పరిష్కరించుకొని మహాసభకు ట్రస్ట్ బోర్డుకి పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు, ఐక్యత వల్లే మున్నూరు కాపుల అభివృద్ధి సాధ్యమవుతుందని మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ముందున్నారని ఇతర కులాలకు మున్నూరు కాపులు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు,ట్రస్ట్ బోర్డు సభ్యులు సుంకరి బాలకిషన్ రావు, మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇకనుండి మ్యారేజ్ బ్యూరో సంవత్సరానికి మూడుసార్లు నిర్వహిస్తామన్నారు, కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, కోశాధికారి లింగిశెట్టి హనుమంతరావు, ఉపాధ్యక్షులు మణికొండ రమేశ్,కొండూరు వినోద్ కుమార్,బిఆర్ జితేందర్,జొన్నాడ శ్రీకాంత్, ఏనుగుల మాణిక్ ప్రభు,లవంగాల అనిల్ కుమార్,ఇసంపల్లి వెంకన్న, మ్యారేజ్ బ్యూరో చైర్మన్ గోపాల రాధాకృష్ణ,కొనతం సురేష్ బాబు,కొమ్మురి శ్రీనివాస్,అనంతుల ప్రహల్లాద్ ఆకుల కనకరాజు,బాసెట్టి దయానంద్,ఆకుల సదానందం లు పాల్గొన్నారు, మహాసభ ప్రతినిధులు సోమారపు అరుణ్ కుమార్, మున్నూరు జైపాల్ రెడ్డి, కొరివి వేణుగోపాల్, సత్యేంద్ర కుమార్,చెలిమెల రమేష్, సప్పిడి శ్రీనివాస్,బిల్లా కంటి రవికాంత్,కందికట్ల భాస్కర్, గూడెపు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డి నోరు తెరిస్తే పాలమ్మినా,పూలమ్మినా అంటాడు..

## నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశాడో తెలియజేయాలి

**టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

మేడిపల్లి,జూన్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) :-నీళ్లు,నిధులు, నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ దోపిడీ పాలనే జరుగుతుందని,ప్రజలు దోపిడీకి గురవుతూనే ఉన్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే దోపిడీని ఆపాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో కరీంగూడ - చర్లపల్లి వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చౌరస్తా వద్ద మహాదీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణ అనుమతులకై ఒక్కో ఇంటి నిర్మాణదారుడి నుంచి 20 వేలు వసూలు చేస్తూ వృద్దులకు 2016 రూపాయల పెన్షన్ ఇస్తూ సీఎం కెసిఆర్ పెద్ద కొడుకునని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాంపల్లి లోని సర్వే నెంబర్ 380 లోని 36 ఎకరాలను బడుగు బలహీన, అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని, ఆ భూమిని లాక్కుంటే నీవు పెద్ద కొడుకువు కాదని ఆ భూమిని తిరిగి ప్రజలకు అప్పగించి దున్నుకోనిస్తే అప్పుడు పెద్దకొడుకు అంటారన్నారు. నియోజకవర్గం నుంచి మంత్రిగా ఉన్న మల్లారెడ్డి తన సొంత నిధుల నుంచి రూపాయి ఖర్చు చేసిన పాపన పోలేదన్నారు. మంత్రి మల్లారెడ్డి ఏమైనా అంటే పాలమ్మినా, పూలమ్మినా అంటడుకానీ అసలు నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశాడో తెలియజేయాలన్నారు. రానున్న 15 రోజుల్లో ఈ రోడ్డు వేయకపోతే మీ భరతం పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ, బి బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య, వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిర్బి పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్టియును బలపరచండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్మిక శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి**



పటాన్చెరు: పటాన్చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బి పరిశ్రమలో త్వరలో జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బి ఆర్ టి యు, బిఎమ్ఎస్, టిఎన్టియుసి ఐక్య కూటమి తరపున పోటీ చేస్తున్న కార్మిక శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ భవన్లో కిర్బి పరిశ్రమ బి ఆర్ టి యు, బి ఎం ఎస్, టి ఎన్ టి యు సి కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు మాజీ కార్మిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న కిర్బి పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్, టి ఎన్ టి యు సి, బి ఎం ఎస్ లు కూటమిగా ఏర్పడి పోటీ చేయనున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే బి ఆర్ టి యు, ఈసారి కిర్బీ పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం కూటమిగా పోటీ చేస్తోందని అన్నారు. ప్రస్తుత అధికార యూనియన్ సిఐటియు పరిశ్రమ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని తెలిపారు. పరిశ్రమ లాభాల్లో కొనసాగుతున్నప్పటికీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్మిక నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చిన తాను నియోజకవర్గంలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. వివిధ పరిశ్రమలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలోనూ కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పారిశ్రామిక రంగంలో చేపడుతున్న విప్లవత్మక సంస్కరణల మూలంగా అంతర్జాతీయ పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. దీని మూలంగా లక్షలాది ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. కార్మిక హక్కుల రక్షణకు బి ఆర్ టి యు కృషి చేస్తుందని తెలిపారు.రాబోయే కిర్బీ పరిశ్రమ కార్మిక గుర్తింపు సంఘం ఘన విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, కార్మిక నాయకులు మాధవరావు (బి ఆర్ టి యు), శ్రీనివాస్ (బిఎంఎస్), సుదర్శన్ (టి ఎన్ టి యు సి), బుచ్చయ్య, భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## లండన్ కిడ్స్ స్కూల్‌ని ప్రారంభించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

బోడుప్పల్, క్రాంతి నగర్ కాలనీ జూన్ 25 (వాయిస్ టుడే ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో ఆదివారం ఉదయం లండన్ కిడ్స్ స్కూల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కోర్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్ మాట్లాడుతు చిన్నపిల్లలకు విద్యాబోధన, చిన్నతనం నుండే క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతతో కూడిన పౌరులను తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం కాలనీ వాసులు, చెంగిచెర్ల ప్రజలు పాల్గొనడం జరిగింది.



## కాలనీ కమాన్‌కు శంకుస్థాపన చేసిన బింగి జంగయ్య యాదవ్

బోడుప్పల్, జూన్ 25 (వాయిస్ టుడే): చెంగిచెర్ల ఒకటవ డివిజన్ పరిధిలోని శ్రీ సాయిబాబా కాలనీ కమాన్ కు శంకుస్థాపన చేసిన స్థానిక కోర్పోరేటర్ శ్రీ జంగయ్య యాదవ్ అనంతరం కలని వాసులు ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొనడం జరిగింది. శ్రీ సాయిబాబా కాలనీలోని సాయిబాబా టెంపుల్ కు కేటాయించిన స్థలమునకు డిస్ప్లే బోర్డును కాలనీ సభ్యులందరి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. కార్పొరేటర్ శ్రీ బింగి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ సాయిబాబా టెంపుల్ ని అతి తొందర్లోనే గుడి నిర్మాణం పూర్తవునట్లు అందరూ కలిసికట్టుగా సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అలగే కలనిలో ఎలాంటి సమస్యలు ఉన్న కోర్పోరేటర్ దృష్టికి తీసుకవస్తే పరిష్కరించే దిశగా చెర్యలు తీసుకుంటనాని హామీ ఇవ్వడం జరిగింది.ద



## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య**

మేడిపల్లి,జూన్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి):- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆదివారం తో జ్ఞానమాల కార్యక్రమం 227 వారాలకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య గారు పాల్గొని మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన ఆలోచన విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరాడు. ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరాడు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపాడు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని తెలిపాడు. ప్రతి నియోజకవర్గంలో పేద విద్యార్థులు నిరుద్యోగులు శిక్షణ పొందేందుకు అంబేద్కర్ పేరు మీద విజ్ఞాన కేంద్రాలను స్థాపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికాల రవీందర్ గారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించినప్పుడే ప్రభుత్వ పాఠశాలల మనుగడ సాధ్యమవుతుందని తెలిపాడు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి అధ్యక్షులు బుగ్గ మైసయ్య, శ్రీరాముల జ్ఞానేశ్వర్, మందుల సూర్య కిరణ్,కొంపెల్లి నరేష్, కామగల బాబు,నత్తి విజయ్, సగ్గు నరసింహ, సవరపు బయన్న, ఈతకోట గోపాలకృష్ణ, ఏ రాజేష్ , జై భీమ్ అజయ్,నాసిక్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

## బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ జూన్ 25 (వాయిస్ టుడే ) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ బూత్ కమిటీ సమావేశం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందాయని ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్తలు బాగా కష్టపడ్డారని ప్రశంసించారు. నియోజకవర్గం లో జరుగుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, శాశ్వత నీటి సమస్య కోసం రేజర్వియోర్, దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఇలా కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియచేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్, విజయకుమార్, డివిజన్ కో ఆర్డినేటర్ విజయసింహ, డివిజన్ ఇంచార్జి సిరాజ్, షరీఫ్, మధు, సర్దార్, దేవమణి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 26 జూన్ 2023



## CPS రద్దుకై కేంద్రమంత్రికి తపస్ వినతి

మెదక్: తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మెదక్‌కి విచ్చేసిన కేంద్ర మత్స్య,పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు పరుషోత్తం రూపాల గారిని కలవడం జరిగింది. 2004 సెప్టెంబర్1 తర్వాత నియమించబడిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెన్షన్ విధానం తొలగించి, దాని స్థానంలో సీపీయస్ విధానం ను అమలు చేస్తున్నారు. CPS విధానంలో ఉద్యోగి పదవి విరమణ అనంతరం నిర్దిష్టమైన పెన్షన్ లేకపోవడం వల్ల ఉద్యోగ,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సీపీయస్ విధానం ను మొదట కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రద్దు చేసి,ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ ,ఉపాధ్యాయులకు కూడా సీపీయస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను అమలు చేయాలని మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు.మంత్రి గారు సానుకూలంగా స్పందించారని అనంతరం మీడియాతో మాట్లాడిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ తెలిపారు.మంత్రిని కలిసిన వారిలో జిల్లా,మండల బాధ్యులు నర్సింలు, మాధవ రెడ్డి,సుంకరి సాయిలు,రమేష్,సిద్దు,ఆంజనేయులు, యాదగిరి,నవీన్ కుమార్,మధు తదితరులు ఉన్నారు.





## "పల్లికొండ శ్రీనివాస్" ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్

గోదావరిఖని. (వాయిస్ టుడే న్యూస్) తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మహజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈరోజు మల్కాపూర్ మండలం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ లోని..3.వ డివిజన్ (50)బూత్,అధ్యక్షులు "పల్లికొండ శ్రీనివాస్" ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్. కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్లి మన ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో చేసిన కార్యక్రమాల కరపత్రాలను వారికి అందచేసి, ఇంటింటికి మోడీగారి స్టిక్కర్ అతికిస్తూ వారిచేత మిస్డ్ కాల్ చేపియ్యడం జరిగింది ఈకార్యక్రమంలో,ముఖ్య అతిధులుగా,రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ "పిడుగు కృష్ణ"పాల్గొన్నారు,సీనియర్ నాయకులు,పల్లి కొండ నర్సింగ్,జూళ్ళ విజయ్,మల్కాపూర్ మండలం అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ కుమార్, మంథని శ్రీకాంత్. సాగి కిషన్ రావు"శక్తి కేంద్రం ఇంఛార్జి"ఇదునూరి చిరంజీవి,సహా ఇంచార్జ్ డబ్బేట కమలకర్"ఇదునూరి శ్రీకాంత్,కిశరి సాయి, కాసుల రాకేష్,చెవుల రాజు,చెవుల రాంచెందేర్,సోషల్ మీడియా ఇంఛార్జి గోషిక, నరేష్,డబ్బేట సందీప్, బుంగ మహేష్ బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ పాఠశాలకు సంబంధించిన బుక్స్ మండల విద్యాధికారిలతో సీజ్...!

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్): ఈ సందర్భంగా ఏబీవీపీ. నగర కార్యదర్శి సిద్దార్థ మాట్లాడుతూ గోదావరిఖని పట్టణంలోని నారాయణ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా బుక్స్ స్టాల్ పేరుతో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫార్మ్ స్టేషనరీ పేరుతో లాభార్చన దయంగా వసూలు చేస్తున్న పాఠ్యపుస్తకాలను ఈరోజు విద్యాధికారులతో సీజ్ చేయించడం జరిగింది. అలాగే జిల్లాలో ఉన్నటువంటి అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లాభార్జన ధ్యేయంగా పుస్తకాలు స్టేషనరీ పేరుతో వేలకు వేల రూపాయలు దోచుకుంటూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది కావున వెంటనే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారి పైన మరియు అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల యొక్క గుర్తింపుని రద్దు చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరుగుతుంది లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ABVP% నగర కార్యదర్శి సిద్దార్థ నాయకులు. పాల్గొన్నారు,



## క్యారెట్ మాలల అలంకరణలో శ్రీదుర్గాభవానీ అమ్మవారు

కరీంనగర్ జూన్ 25(వాయిస్ టుడే )కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని క్యారెట్ మాలలతో అలంకరించారు. ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

# ముదిరాజులకు కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి




మరికల్ జూన్ 25 (వాయిస్ టుడే): బీసీ ఐక్యవేదిక నారాయణపేట నియోజకవర్గముఖ్య నాయకుల సమావేశానికి బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాజు మరికల్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బీసీ లైన ముదిరాజులపై కౌషిక్ రెడ్డి మాటలను ఖండిస్తున్నాం వెంటనే ముదిరాజులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నం ,బీసీ ఐక్యవేదిక ద్వారా గ్రామీణ క్షేత్రస్థాయిలో బీసీలను చైతన్యం చేయాలని. బీసీలకు లక్ష రూపాయల రుణ ఆర్థిక సహాయం విషయంలో బీసీ ప్రజలను ఆన్లైన్ అప్లికేషన్ పేరుతో వేలకోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖాతాలో జమ చేసుకున్నదని దీనిని ప్రజలందరూ గమనించాలని తెలంగాణ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి 2023 ఎలక్షన్లో మరోసారి గద్దెనెక్కాలని అధికారం దక్కించుకోవాలని వ్యవహరిస్తుందని తెలంగాణ ప్రభుత్వం పైన ఆయన మండిపడ్డారు. బీసీలకు జనాభా దమాషా ప్రకారం బడ్జెట్ కేటాయించి ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా కాకుండా బీసీలందరికీ రుణ సాహాయం అందించాలని వారుమాట్లాడారు. ప్రతి నెల నాలుగో శనివారం అన్ని పాఠశాలలో నో బ్యాగ్ డే జరపాలని ప్రభుత్వం ఆదేశించిన కొన్ని పాఠశాలలో మాత్రమే ఆటల పోటీలు విద్యార్థులకు అసక్తి కలిగించే కార్యక్రమాలు నిర్వహించిన ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని ప్రైవేటు స్కూల్లపై చర్యలు తీసుకోవాలని మాట్లాడారు బీసీలను బీసీ వర్గాలను అసభ్య పదజాలంతో దూషించిన అవహేలన చేస్తూ మాట్లాడిన ఏంతటి వారినైనా రాజకీయంగా ఓటు బ్యాంకు ద్వారా సమాధి చేస్తామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో పాల్గొన్నవారు బీసీ ఐక్యవేదిక నియోజకవర్గనాయకులునరెష్ యాదవ్, విష్ణు వర్ధన్, రాఘవేంద్రముదిరాజ్ ,తిరుపతయ్య గౌడ్, రామాంజనేయులు ముదిరాజ్, అంజనేయులు గౌడ్ తదితర బీసీ ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్



భువనగిరి (వాయిస్ టుడే 25 జూన్)కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జులై 2వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీలలో 16 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న యువతీ యువకులంతా విద్యార్థినీ విద్యార్థులు అంతా ఈ పోటీలలో పాల్గొని విలువైనటువంటి లాప్టాప్ స్మార్ట్ ఫోన్ ట్యాబ్ ఎలక్ట్రికల్ స్కూటీ వంటి విలువైనటువంటి బహుమతులు గెలుపొందాలని విద్యార్థులకు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ కొరకు రిజిస్టర్ చేసుకోవడానికి 7661899899 ఈ నంబర్ కి missed cal. ఎవ్వగానే మీకు ఒక లింకు వస్తుంది. లింక్ మీద క్లిక్ చేసి మీ వివారలు నమోదు చేసుకొని Referral code KUMBAM ANIL REDDY ఎంటర్ చేయగలరు యువత అందరూ రాజీవ్ గాంధీ క్విస్ కాంపిటీషన్లో పాల్గొనాలని కోరుతున్న వారు డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు అచ్చయ్య గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు MD జానీ , మండల్ సెల్ అధ్యక్షుడు బండారి బుచ్చి రాములు , చింతల శ్రీనివాస్ రెడ్డి, , మండల కోర్ కమిటీ అధ్యక్షుడు మన్నె రాజేశ్వర్, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్, సెల్ అధ్యక్షుడు రాజేందర్ నాయక్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్: ఎబివిపి

కరీంనగర్, జూన్ 25( వాయిస్ టుడే): నేడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం చేయాలని ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్స్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దశాబ్ది కాలం గడిచిన కూడా ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు పూర్తిగా విద్యను నిర్వీర్యం చేసింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అంటూ ప్రకంపనలు పలికి వారి హామీలను అమలు చేయకుండా రేష్నలైజేషన్ పేరు మీద 8,624 ప్రభుత్వ పాఠశాలలు మూసివేసారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేవని, 6800 ప్రాథమిక పాఠశాలలో ఒకే టీచరు ఉన్నారని, 596 మండలాల్లో 578 మండలాలకు విద్యా అధికారులు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మన ఊరు మన బడి కార్యక్రమానికి 7 కోట్ల నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తామని హామీలతో చేతులు దులుపుకొని మళ్లీ ఇప్పుడు మరొక నాటకంతో తెరపైకి వచ్చి మళ్లీ 3500 కోట్ల తో పాఠశాలల అభివృద్ధి అంటూ హడావుడి చేసింది అన్నారు. రాష్ట్రంలో 15 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా మౌలిక వసతులు కల్పిస్తే. ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థికి ఏ విధంగా నాణ్యమైన విద్య అందుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలు గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని జలగల పిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించు కోవడంలేదని, ఎలక్షన్ ఫండింగ్ లకు అమ్ముడుపోయి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని విద్యార్థి జీవితాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న అక్రమంగా నడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని, అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల బంధు పిలుపులో భాగంగా ప్రతి ఒక్క పాఠశాల స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణు, నందు జోనల్ ఇన్చార్జులు శ్రీ వర్ధన్, నగర కార్యకర్తలు అబ్దుల్ పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ ఆత్మహత్య



చేవెళ్ల...జూన్ 25 (వాయిస్ టుడే) పర్సనల్ సమస్యల కారణంగా మోకిలలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసే మాణిక్యం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సంగారెడ్డిలో చోటుచేసుకుంది. 1993 బ్యాచ్కు చెందిన కానిస్టేబుల్ మాణిక్యం సంగారెడ్డి లో కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండేవాడు . సంగారెడ్డి లో కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. ఈనెల 10వ తేదీన సైబరాబాద్ కమిషనరేట్ శంకరపల్లి మండలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా జాయిన్ అయ్యాడు. ఏమైందో తెలియదు ఈరోజు సంగారెడ్డిలో నివాసంలో ఎవరు లేని సమయంలో మద్యం సేవించి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు..

# మేయర్ సునీల్ రావుకి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ

### గోదాంగడ్డ ఆటో డ్రైవర్లతో బ్రేక్ఫాస్ట్ & చిట్ చాట్‌లో మల్యాల సుజిత్ కుమార్,




కరీంనగర్, జూన్ 25( వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలోని గోదాంగడ్డ అయ్యప్ప దేవాలయం వద్దగల ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులతో ఆదివారం ఉదయం బ్రేక్ఫాస్ట్ చిట్ చాట్ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ నిర్వహించారు . గతంలో కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పనులను వివరించారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రతీ సామాన్యుడికి, పేదవాడికి, యువతకి, విద్యార్థులకు, మహిళలకు, చిరు వ్యాపారస్తులకు సమన్యాయం కలుగుతుందని సంక్షేమ కార్యక్రమాలు విస్తృతమవుతాయని తెలిపారు. ఆటో డ్రైవర్లు తమ సమస్యలని చెప్పుకోగా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే డీజిల్ ధరలు తగ్గుతాయని, వారి కుటుంబానికి కావాల్సిన వంట గ్యాస్ సిలెండర్ ఐదువందలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అలాగే వారికి ఆరోగ్య భద్రతని కల్పించే పథకాలు తిరిగి అమలులోకి వస్తాయని తెలిపారు . స్థానిక మేయర్ సునీల్ రావు తన డివిజన్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారందరికీ అండగా ఉంటామన్నారు. పొన్నం ప్రభాకర్ గారిని, కాంగ్రెస్ పార్టీ ని చులకన చేసి మాట్లాడుతున్న సునీల్ రావు గతం మర్చిపోవద్దని సూచించారు. సునీల్ రావు కి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కలిపించిందని, మార్కెట్ కమిటీ చైర్మన్ ని చేసి నాయకున్ని చేయడమే కాకుండా తన కుటుంబ సభ్యులకి కూడా రాజకీయాల్లో అవకాశాన్ని కలిపించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ లో ఎదిగి తాను తన సతీమణి కార్పొరేటర్ లుగా ఎన్నికయ్యాక కాంగ్రెస్ పార్టీ కి ద్రోహం చేసి బీఆరెస్ పార్టీ లోకి వెళ్లి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నాయకులని చులకనగా మాట్లాడటం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, మన అందరికి మంచిరోజులు ముందున్నాయని ఆటో యూనియన్ సభ్యులకి, స్థానిక ప్రజలకి తెలిపారు సుజిత్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం శ్రీనివాస్, అనిల్, నవాజ్ హుస్సేన్, బుర్ర నాగరాజు, భరత్, సంతోష్, ఆటో యూనియన్ అధ్యక్షులు గుడాల రవి, ముజ్జు, ముజాయిద్, జాఫర్, సదానందం, రమేష్ పాల్గొన్నారు.

## సంబంధం లేని గొడవలపై టిడిపి నాయకులను అరెస్టు చేయటం బాధాకరం

### ఎంపీటీసీ గంగాభవాని



అశ్వాపురం, జూన్ 25. (వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురంమండల కేంద్రంలో ఆదివారం టిడిపి ఎంపీటీసీ తుళ్లూరి గంగ భవాని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్, తుళ్లూరి రమేష్ ల పై అక్రమ కేసులను పెట్టి, అరెస్టులు చేయడం అన్యాయమని అన్నారు. సంబంధం లేని గొడవలతో తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పై అక్రమంగా కేసులు పెట్టి, అరెస్టు వారెంట్లు తీసుకురావడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వం వారిపై పెట్టిన కేసులను ఎత్తు వేయాలని లేనియెడల రానున్న ఎన్నికలలో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పే గడువు దగ్గరలో ఉన్నదని దానికి ఫలితం అనుభవిస్తారని ఆమె అన్నారు.

## ఎనిమిది మంది పై అరెస్ట్ వారెంట్లు

అశ్వాపురం జూన్ 25 ( వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో గత ఏడాది జూన్ 28న పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన దాడికి సంబంధించిన కేసులో పాయం సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎనిమిది మందిపై అరెస్ట్ వారెంట్లు జారీ చేశారు. ఎఫ్ఐఆర్ నెంబర్ 105 లో తుళ్లూరు బ్రహ్మయ్య, ముత్తినేని వాసు, తుళ్లూరి ప్రకాష్, తుళ్లూరి రమేష్, బొబ్బల నాగేశ్వరరావు, వలబోజు మురళి, మండేపూడి భాస్కర్, బొల్లినేని గణేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. వీరిపై 148, 324, 448, 294,(బి) 506 ఆర్/ డబ్ల్యు 149 సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. అయితే వీరిలో తుళ్లూరు రమేష్ ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ గా తరలించారు.



## ఆర్ఎంపీ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

మక్తల్ జూన్ 25 (వాయిస్ టుడే): నారాయణపేట జి మక్తల్ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి వైద్యులు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ప్రముఖ గైనకాలజిస్ట్ అక్షిత రెడ్డి అన్నారు. తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ పట్టణంలో ఆర్ఎంపి వైద్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేసి, రోగి పరిస్థితిని బట్టి మెరుగైన వైద్యం కోసం నిపుణులైన వైద్యుల వద్దకు రెఫర్ చేయాలని అన్నారు. గ్రామాల్లో పేద ప్రజలకు ఆర్ఎంపీలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆమె అన్నారు. విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు 50 ఏళ్లు దాటిన ఆర్ఎంపీలకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలను అందించరాదన్నారు. ఈ సందర్భంగా అక్షిత రెడ్డి తో పాటు డాక్టర్ మణి వర్ధన్ రెడ్డిని ఆర్ఎంపీ వైద్యులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం జిల్లా విశిష్ట అధ్యక్షులు సిద్రామేశ్వర్, మక్తల్ మండల అధ్యక్షులు ఎస్.చక్రధర్, ఆర్ఎంపీలు ఆశప్ప, శంకర్, నర్సన్ గౌడ్, కృష్ణయ్య, మనోహర్ లాల్, రుకియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



రఘునాథపల్లి, జూన్ 25, (వాయిస్ టుడే) మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన 1999-2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అంతా ఒక్కచోట చేరి వారి చిన్ననాటి గత స్మృతులను స్మరించుకుని ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేసారు.అనంతరం గతంలో పూర్వ విద్యార్థులకు విద్యను నేర్పిన గురువులకు పాద పూజ చేసి శాలువాలతో సత్కరించి మూమెంటో అందించి పాదాభి వందనం ద్వారా వారు గురువుల ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గతంలో తమతో పాటు చదువుకున్న వారికీ ఏ ఆపద కలిగిన తమ వంతు సహకారం అందిస్తామని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాడూరి పరశురాములు, సర్పంచులు ముప్పిడి శ్రీధర్,గుడి రాంరెడ్డి, బక్క యాదగిరి,ఉమా మహేశ్వర్, బాలకృష్ణ ఐలోని, గుగ్గిల రవికుమార్, కృష్ణవేణి, నాసగొని రజిని, మీసాల పరుశ రాములు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు.

దుబ్బాక (వాయిస్ టుడే న్యూస్): సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గంభీర్ పూర్ ,చికోడు, గ్రామాల నుండి బిజెపి, బిఆర్ఎస్, పార్టీల యువత సుమారు 60 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి రావడం శుభ సూచకమని యువతను పార్టీలోకి స్వాగతం తెలుపుతూ అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దుబ్బాకలో జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. దుబ్బాకలో అభివృద్ధి చేసింది చెరుకు ముత్యంరెడ్డి హయాంలో నే జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు చేరువయ్యే విధంగా రైతులకు రుణమాఫీ ఇండ్లు లేని పేదలకు ఇండ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల ఇంచార్జ్ కొంగరి రవి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ ఇంచార్జ్ ,మంద శ్రీనివాస్, రాజిరెడ్డి, దుబ్బాక పట్టణ యువజన అధ్యక్షులు భరత్, నాయకులు మట్ట కిషన్, ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక గడ్డపై గెలుపే లక్ష్యంగా బి.ఆర్.ఎస్ పార్టీ లక్ష్యం

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక మోహన్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే న్యూస్) :జూన్ 25, ప్రతి నిత్యం కార్యకర్త కష్టసుఖాల్లో ప్రయాణిస్తున్నాడు. అదే పనిలో దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ ఉమ్మడి మండల కేంద్రంలో యూత్ నాయకులు రాజేందర్, గ్రామ సర్పంచ్ మరియు వివిధ కార్యకర్తలతో సమావేశమై పార్టీ బలోపేతానికి తగు చర్చలు జరపాలి. ఏది ఏమైనా రానున్న ఎలక్షన్ లో బిఆర్ఎస్ జెండా దుబ్బాక పై ఎగరాలని ఆత్మీయ పలకరింపుతో అందరూ అనుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా వివిధ పదవులకు సంబంధించిన నాయకులు చర్చించారు.ం

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

అశ్వాపురం, జూన్ 25. (వాయిస్ టుడే న్యూస్ )భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజర గ్రామంలో ఆదివారం ముంద్రు రాంబాబు అనే రైతు గేదె చేనులో గడ్డిమేస్తుండగా క్రిందకు వేలాడుతున్న విద్యుత్ లైను వైరు తగిలి మృతి చెందింది.

హర్యానా నుంచి తీసుకువచ్చిన గేదె మరణించడం తో రైతు ముంద్రు రాంబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గేదె సుమారు లక్ష రూపాయలు విలువ చేస్తుందని తెలిపారు. అశ్వాపురం పశు వైద్యాధికారి సరస్వతి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు తగిన చర్యలు తీసుకొని మూగజీవాలు ప్రాణాలు కోల్పోకుండా విద్యుత్ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలి: డీ.జే.ఎఫ్

మెదక్ (వాయిస్ టుడ): పటాన్చెరులో సంగారెడ్డి జిల్లా డీ.జే.ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక హాజరయిన డీ.జే.ఎఫ్ జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్,జాతీయ అధ్యక్షులు కృష్ణా రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ విజయ్ కుమార్ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డీజేఎఫ్ జాతీయ మరియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పటాన్చెరు పట్టణ కేంద్రంలో ఆదివారం డీజేఎఫ్ సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని జాతీయ మరియు రాష్ట్ర కమిటీ నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో మీడియా నిర్వర్తించిన పాత్ర ఎనలేనిదని, తెలంగాణ ఏర్పాటు అనంతరం సిఎం కెసిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా జర్నలిస్టులదరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డీజేఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విజయకుమార్ అన్నారు.



ఆదివారం పటాన్చెరులో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) సంగారెడ్డి జిల్లా సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి డీ.జే.ఎఫ్ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తిలో రాణించడానికి డిజెఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. జర్నలిస్టులు తమని తాము గొప్ప జర్నలిస్టులుగా తీర్చిదిద్దుకోవడానికి ఈ శిక్షణ తరగతులు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రజాసమస్యలనే అజెండాగా చేసుకుని పాత్రికేయులు పనిచేసే సందర్భంలో ప్రజలకు తప్పక మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు నిజమైన ప్రజాసమస్యలను శోధించి వెలుగులోకి తీసుకొస్తే ప్రభుత్వాలు తప్పక స్పందిస్తాయని తద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా తప్పక కృషి చేస్తానని, డిజెఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే 'శ్కెలి' శిక్షణను డీజేఎఫ్ సభ్యులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.జె.ఎఫ్ జాతీయ పిఆర్ఒ సిద్దు బట్రాజ్, కార్యదర్శి దారా మధు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ విజయ్ కుమార్,సంగారెడ్డి డీ.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి శేఖర్,జిల్లా కన్వీనర్ మాణిక్యం,ఉపాధ్యక్షులుగా సాయిరాం,అశోక్,సంయుక్త కార్యదర్శి శ్రవణ్ గౌడ్, కోశాధికారి బాబుగౌడ్, కార్యదర్శులుగా శంకర్,నాగేష్ ఎన్నికయ్యారు.


# తెలంగాణ వచ్చాకనే పల్లెసీమల అభివృద్ధి... చెరువుల్లో జలకళ పెరిగింది

## భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి

### పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి



భువనగిరి,జూన్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి మండలం లోని మన్నేవార్ పంపు గ్రామం లో బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగాభువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పార్టీ నాయకులను కార్యకర్త లను ఆయన ఆత్మీయంగా పలకరించారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రం లో ప్రతీ ఒక్క పల్లె అభివృద్ధి చెందాయని,గత హయాం లో బతుకమ్మ పండుగ వస్తే బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి ట్యాంకర్లలో నీటిని తెచ్చి నిమజ్జనం చేయడం మనమందరం చూసామన్నారు. ఇప్పుడు మిషన్ కాకతీయ ద్వారా గ్రామాలలో చెరువులన్ని అభివృద్ధి చేసుకొని నీటితో నిండివున్నాయి అని అదేవిధంగా మిషన్ భగీరథ తో ప్రతీ ఒక్క ఇంటి కి నీరు అందిస్తున్నాం అన్నారు. అదేవిధంగా వృద్ధాప్య ఆసరా పింఛన్ల తో వృద్ధులు,వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూతనిస్తుందని ఇలాంటి ముఖ్యమంత్రి ని బి ఆర్ ఎస్ పార్టీని మరో మారు గెలిపించుకునే అవసరం ఉందని, కేసీఆర్ దయ వల్ల మొదటి 5 సంవత్సరాలలో తరువాత ఐదేళ్లలో ఎంతో ప్రగతిని సాధించామని మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తేనే ఇంకా మరెన్నో పథకాలతో ముందుకు వెళతాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర పార్టీల నుండి వచ్చిన వాళ్ళను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఫైళ్ల ఫౌండేషన్ ద్వారా గ్రామంలో వివిధ కారణాల వల్ల మరణించిన 37 కుటుంబాలకు 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు సిద్ధం

### ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ

సైదాపూర్(వాయిస్ టుడే ):అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి 73 వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామములోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగాయి ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శ మొలుగూరి హరికృష్ణ కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ %ూ×ూదీ% 1951 జూన్ 25 న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానం తో సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణం కై ఉద్యమిస్తు విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుంది అన్నారు ,అదేవిధంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలకు నిలయంగా మారాయన్నారు అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ ప్రవేట్ విద్యా వ్యవస్థకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధి కృషి చేయాలని తెలిపారు విద్యా కాషాయకరణకు బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున కుట్ర చేస్తుందని తీవ్రంగా తప్పు పట్టారు విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో %ూ×ూదీ% నాయకులు కనకం అజయ్, మరుపాక మహేష్,మొలుగూరి శ్రీమాన్,సాయికిరణ్, మహిపాల్,అజయ్,అరుణ్ తేజ,వంశీకృష్ణ,దప్పు కుమార్, సంగాల విక్రమ్,మరుపాక అర్జున్ పాల్గొన్నారు.



## వాస్తవ వీడియోలను ఎడిట్ చేసిన ముగ్గురు వ్యక్తుల అరెస్టు

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 25: మంత్రి మాట్లాడిన వాస్తవ వీడియోలను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన ముగ్గురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ మంత్రి ఒక కార్యక్రమంలో మాట్లాడిన మాటలను వారి పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినట్లు చేసిన సుంకరి నరేష్ పై షానం గంగాధర్ ఈనెల 16వ తేదీన సోన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. నరేష్ ను విచారించగా ప్రధాన సూత్రధారి సారంగాపూర్ మండల్ జాం గ్రామానికి చెందిన వెలిశాలి తిరుమలాచారి, దిల్వార్పూర్ గ్రామ వాసి చల్లాసాయి సాయన్న అని తెలిపాడని, సోషల్ మీడియాను ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడాలని శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కేసును త్వరగా చేయించుటలో సహకరించిన ఐటీ కోర్ ఇన్చార్జ్ రవికుమార్ సిఐ నవీన్ కుమార్ ఎస్సై సంతోషం రవీందర్ లను డి.ఎస్.పి అభినందించారు

## లక్ష సాయం దరఖాస్తుల పరిశీలన..

## కరీంనగర్ రూరల్ మండలంలో 699 ధరఖాస్థులు

కరీంనగర్ జూన్ 25(వాయిస్ టుడే )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ బంధు లక్ష సాయం దరఖాస్తులను కరీంనగర్ రూరల్ మండలం దూర్షెడ్ లో ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు తో కలసి ఎంపీడీఓ జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు..ఈ సందర్బంగా కరీంనగర్ రూరల్ మండలంలో 699 అప్లికేషన్లు వచ్చినాయని వెల్లడించారు.. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామోజీ తిరుపతి పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు



## యువతకు మామిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

దుబ్బాక (వాయిస్ టుడే న్యూస్) జూన్ 25, సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రజాహిత ఫౌండేషన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుబ్బాక మామిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత తన కాళ్ళ పైన వారు ఎదగాలని ఎన్నో శిక్షణ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, ఎంపీటీసీ వనిత వేణు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్ నాగరాజు దౌల్తాబాద్ మండల యువజన నాయకులు నర్ర రాజేందర్, ఆంజనేయులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ, రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, సోషల్ మీడియా ప్రింటర్ మండల సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గువ్వలేగి యువజన నాయకులు సందీప్ బిఆర్ఎస్వి అధ్యక్షులు ఆనంద్ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు మోహన్, ప్రశాంత్ ,నవీన్, తుడుం ప్రసాద్ ,తదితరులు ఉన్నారు.

# పెరుగుతున్న దొంగతనాలు.. ఆందోళనలో రైతులు!

కోదాడ/నడిగూడెం, జూన్ 25(వాయిస్ టుడే) మండలంలో రోజు రోజుకి గేదెలు ,మోటర్లు ,స్టార్టర్లు చోరీలు పెరిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన పశువులు గేదెలు, వేసవిలో మేతకు వెళ్లి కలవర పడి వేరే గ్రామానికి వెళ్ళిన చోట ఇదే అదునుగా భావించిన కొందరు వాటిని ఇండ్లలో బంధించి కొన్ని రోజుల తర్వాత దగ్గర్లో ఉన్న కోదాడ సంతలో అమ్ముకుంటు, లక్షలు అక్రమ మార్గంలో, సంపాదిస్తూ ,తమ వ్యాపారాన్ని మూడు పూవులు ఆరుకాయలుగా సాగిస్తున్న సంబంధిత అధికారులు పేక్షక పాత్ర వహిస్తున్నారనే విమర్శలు సర్వత్రా రైతుల నుండి వ్యక్తం అవుతున్నాయి. నడిగూడెం మండల%శీ% పరిధిలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై న రైతులు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటర్లు ,స్టార్టర్లు చోరీకి గురవుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చోరీలపై అనేక కేసులు పోలీస్ స్టేషన్లో నమోదు చేసినప్పటికీ , దొంగలు మాత్రం తప్పించుకుని యదేచ్ఛగా తిరుగుతున్నారు. పశువులకు కొనుగోలు చేసే బ్రోకర్లు అనేక మంది పుట్టగొడుగుల్ల,పుట్టి గ్రామాలు తిరుగుతూ , అక్కడక్కడ కొనుగోలు చేస్తూ,ఊరు బయట మేతకు వెళ్ళిన పశువులను, గేదెలను అక్కడే బంధించి, రాత్రి వేళల్లో టాటా ఏసీల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా,



దగ్గరలో ఉన్న కోదాడలో పశువుల సంతలో అమ్ముతూ ,పట్టుబడిన వ్యాపారుల ను కోదాడ పోలీస్స్టేషన్లో కేసు నమోదైన విషయం పాఠకులకు విధితమే. మండలంలోని రామాపురం ,చాకిరాల ,సిరిపురం ,గ్రామాల్లో అనేకమార్లు జరిగిన దొంగతనాలను పోలీస్ స్టేషనులకు వెళ్లకుండా పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయి. దీనివల్ల దొంగతనాలు అరికట్టకపోగా జరిమానాలు, వేసి చేతులు దులుపుకోవడంతో మళ్ళీ అదే పనిగా దొంగతనాలకు పాల్పడటం రివజు గా మారింది. గతంలో రామాపురం గ్రామానికి చెందిన కృష్ణ సాగరపు జానయ్య, కుక్కడపు సత్యనారాయణ, సంబంధించిన లక్షల విలువ చేసే ఎద్దులను రాత్రి వేళలో దొంగిలించి ఆంధ్రకు తరలిస్తుండగా గరికపాటి ఏరు వద్ద రైతులను చూసి ఎద్దులను వదిలి పారిపోయినట్లుగా , గ్రామస్తుల ద్వారా తెలుస్తుంది. కొంతమంది రైతులే తప్పిపోయిన గేదెలను తమ ఇండ్లలో బంధించి వారం రోజులపాటు ఉంచి కోదాడ సంతకు తరలిస్తూ ఎంతో కొంత కు అమ్ముకుంటున్నట్లు పలువురి ద్వారా తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పశువులు,గేదెలను , మోటర్లు, స్టార్టర్లు, అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### కఠిన చర్యలు తప్పవు

**-ఎం ఏడుకొండలు నడిగూడెం ఎస్ఐ**

మండలంలో పశువులు విద్యుత్తు మోటర్లు,స్టార్టర్ల మోటార్ల దొంగిలించిన వారిపై రైతుల ఫిర్యాదు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని నడిగూడెం ఎస్ఐ ఎం ఏడుకొండలు హెచ్చరించారు. తప్పిపోయిన పశువులను బంధించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.



## రైతుల పట్ల పారదర్శకంగా వ్యవహరించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

హుజూర్‌నగర్ జూన్ 25 (వాయిస్ టుడే): రైతులు పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమై మాట్లాడుతూ రైతుల పేరిట సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నామంటూ రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. రాబోవు సీజన్లో రైతులు ఇబ్బందులు పడకుండా నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యాపారులపై కఠినంగా పీడి యాక్ట్ ను అమలు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో లక్ష రూపాయల రుణ మాఫీని ఏకకాలంలో అమలు చేయాలని, రైతు సమస్యలపై నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతి పత్రాలను అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

కోదాడ /నడిగూడెం : జూన్ 25(వాయిస్ టుడే) .08.06.2023 నాడు మన మిత్రుడు 2014 బ్యాచ్ కు చెందిన దుండిగల్ ఎస్సై ప్రభాకర్ రెడ్డి గుండెపోటుతో మరణించగా, ప్రభాకర్ రెడ్డి లేని లోటును ఎంతో కొంతో ఆ కుటుంబానికి అతని కుమార్తెకు సహాయం లో భాగంగా, ప్రభాకర్ రెడ్డి బ్యాచ్ మేట్స్ అందరం కలిసి 25 లక్షల రూపాయలను చెక్కు రూపంలో ఆదివారం ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు హయత్ నగర్ లోని అతని అత్త నివాసంలో అందజేయడం జరిగింది. ఇట్టి 25 లక్షల రూపాయలలో 20 లక్షల రూపాయలను ప్రభాకర్ రెడ్డి కూతురు అక్షయరెడ్డి(3 సం) పేరు మీద మ్యూచువల్ ఫండ్స్ రూపంలో ఫిక్స్ డ్ డిపాజిట్ చేయగా, మిగతా 5 లక్షల రూపాయలను ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి భార్య లక్ష్మి ప్రసన్న, తల్లిదండ్రులు, ప్రభాకర్ రెడ్డి స్వంత అన్న దయాకర్ రెడ్డి(ఎల్ బి నగర్ ఎస్ ఐ) 2014 బ్యాచ్ (TS & AP) వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు టాటా శ్రీధర్, రామకృష్ణ, శ్రీనివాసులు, లతో పాటు ఇతర ఎస్సైలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



హుజూర్‌నగర్ జూన్ 25( వాయిస్ టుడే): పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద రెవెన్యూ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం సరైన విధానం కాదని ప్రజా ఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు షేక్ మోయిన్ జానీ పాషా వేముల నాగరాజు ఎండి ఆసిన్ బాబా అన్నారు ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రెవెన్యూ శాఖలోపనిచేస్తున్న వీఆర్ఏలకు నిబంధనలకు విరుద్ధంగా తాసిల్దార్ జయశ్రీ ఇళ్ల ప్లాట్లు కేటాయించడం సరైన విధానం కాదన్నారు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఆర్డీఓ రెవిన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జగన్ గౌడ్ సలీం బాబా సైదులు పాల్గొన్నారు.

## ఆవులను తరలిస్తున్న కంటైనర్లనుల స్వాధీనం చేసుకున్న కోదాడ పోలీసులు

కోదాడ, జూన్ 25(వాయిస్ టుడే): బక్రీద్ సందర్భంగా హైదరాబాద్ కబేలాకు కంటైనర్ లో అక్రమంగా తరలిస్తున్న 38 ఆవులను గుర్తించిన కోదాడ రూరల్ పోలీసులు.. ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. సాధారణ తనిఖీలలో భాగంగా కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ యందు వాహనాలు తనిఖీలు చేస్తుండగా విజయనగరం నుండి హైదరాబాద్ కబేలాకు తరలిస్తున్న ఆవుల కంటైనర్ ను గుర్తించి జీవ హింస నిరోధ చట్టం,తెలంగాణ గోవధ నిరోధ చట్టం కింద కేసు నమోదు చేసి ఆవుల లోడుతో ఉన్న కంటైనర్ వాహనాన్ని గోశాలకు తరలించారు. డ్రైవర్ తో సహా మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు..

## బిజెపి ఇంటింటా ప్రచారం



కోదాడ /నడిగూడెం :జూన్ 25(వాయిస్ టుడే ) మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా మండలంలోని రత్నవరం గ్రామంలో నడిగూడెం మండల బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈసారి తెలంగాణలో బిజెపి అధికారంలో తీసుకురావాలని కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్ ,నాయకులు . ఉపేందరు, ఉపేందర్ పాల్గొన్నారు.

## ఢిల్లీలోనే ఆ ఇద్దరు నేతలు..



న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణ పర్యటన ఉన్నప్పటికీ బీజేపీ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. ఆ ఇద్దరు నేతలు ఢిల్లీలోనే ఆగిపోయారు. పార్టీలో మరికొందరు అగ్రనేతలను కలిసే ఆలోచనలో ఆ ఇద్దరు నేతలు ఉన్నట్లు సమాచారం. కాగా జేపీ నడ్డా తెలంగాణ పర్యటనపై బీజేపీ నేతలు ఆశలు పెట్టుకున్నారు. బీఆర్ఎస్‌తో పోరుపై క్లారిటీ ఇవ్వాలంటున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ వైఖరి మారింది. బీఆర్ఎస్‌తో పోరులో బీజేపీ అగ్రనాయకత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని బీజేపీ నేతలు ఆరోపించారు. బీఆర్ఎస్‌తో కఠినంగా వ్యవహరించకుంటే తెలంగాణలో తీవ్రంగా నష్టపోతామని కమలం పార్టీ నేతలు అంటున్నారు. ఇదే అంశాన్ని ఢిల్లోలో అమిత్ షా, జేపీ నడ్డాలకు ఈటల, రాజగోపాలరెడ్డి వివరించారు. దీంతో నాగర్‌కర్నూల్ సభలో జేపీ నడ్డా ప్రసంగంపై బీజేపీలో ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్‌తో పోరుపై జేపీ నడ్డా స్పష్టత ఇవ్వాలని బీజేపీ క్యాడర్ అంటోంది..



## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి: బొల్లం కళ్యాణ్

కోదాడ ,జూన్ 25(వాయిస్ టుడే) యువత క్రీడలలో రాణించాలి నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు బొల్లం కళ్యాణ్‌యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు బొల్లం కళ్యాణ్ అన్నారు ఆదివారం కోదాడ పట్టణ బాలల ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన రంగశెట్టి రంగారావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు లంక నిరంజన్ రెడ్డి, కాజా భాయ్, ఎస్.కె మదర్ ,దమ్ము శ్రీనివాస్ ,చిన్న విష్ణువర్ధన్ రావు ,చాపల రామారావు పంది తిరపయ్య, పాముల భాస్కర్ ,క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దేవుని సన్నిధిలో అన్నదానం

**మాజీ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి**

కోదాడ ,జూన్25 (వాయిస్ టుడే ) ఆదివారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కోదాడ మండలం, యర్రారంలో స్వయం వ్యక్త శ్రీ దూళ్ల గుట్ట బాల ఉగ్ర నరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## వేపల సింగారం వాసికి గౌరవ డాక్టరేట్ ప్రధానం



హుజూర్ నగర్ జూన్ 25 (వాయిస్ టుడే): హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన సిహెచ్ జ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ప్రధానం చేశారు.నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎంబీఏ అభ్యసించి 2010 నుండి అదే విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో బిజినెస్ మేనేజ్మెంట్ అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. ఓయూలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్య సి.వి రంజని ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా పోలీసుల్లో వృత్తిపరమైన స్వీయ ఒత్తిడి అవగాహన అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈసందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందించిన అల్వాల రవి ,ఆచార్య సరిత, డాక్టర్ లక్ష్మి ప్రభ, సబీనా, హెరాల్డ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభానికి సిద్ధమైన కల్వర్టు.!

కోదాడ/నడిగూడెం, జూన్25 (వాయిస్ టుడే) మండలం లోని రామాపురంలో , 13 బి కొమరబండ మేజర్ కాలువపై నిర్మించిన కల్వర్టు ప్రారంభానికి సిద్ధంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక సర్పంచ్ గుజ్జ అనసూయమ్మ , రామాపురం ఎంపీటీసీ నడిగూడెం ఎంపీపీ యా తాకుల జ్యోతి మధుబాబు,సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్న కోటిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మునగా గోవిందు, మరి కొంతమంది బిఆర్ఎస్ నాయకులు, ప్రమాదాలకు నిలయంగా ఉన్న కల్వర్టు కు నిధులు మంజూరు చేయాలని కోరగా, ఎమ్మెల్యే అప్పటికప్పుడే ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్లో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన కల్వర్టుకు నిధులు మంజూరు చేయించి, రెండు మూడు,నెలల వ్యవధిలో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించ టం, కాంట్రాక్టర్ అధికారుల సమక్షంలో పూర్తి చేయడం పట్ల స్థానికులు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కల్వర్టును ప్రారంభించనున్నట్లు, స్థానిక సర్పంచ్ గుజ్జ అనసూయమ్మ, డైరెక్టర్ కోటిరెడ్డి తెలిపారు.



## 34 వ డివిజన్ మేరు సంఘం అధ్యక్షులుగా మధుసూదన్

వాయిస్ టుడే (వరంగల్) గ్రేటర్ వరంగల్ 34 వ డివిజన్ శివనగర్ లో మేరు సంగం నూతన కార్యవర్గాన్ని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు,వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్, మేరు, ఎన్నికల పరిశీలకులు కర్నె రవీందర్ మేరు, ఎన్నికల అధికారి గూడూరు బాలాజీ మేరు లు ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల ఇంచార్జ్ లు పెండ్యాల హరిప్రసాద్ ,కర్నె రవీందర్,గూడూరు బాలాజీ లు మాట్లాడుతూ మేరు కులస్తులు తమ కుల వృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఇవ్వబోతున్న ఒక లక్ష రూపాయల బీసీ ఆర్థిక సహాయాన్ని మేరు కులస్తులందరికి వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు,.అలాగే ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విదంగానే 50 సంవత్సరాలు వయసు ఉన్న మేరు కులస్తులకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని,ప్రభుత్వ స్కూల్స్ లలో యూనిఫామ్ కుట్టే పనిని స్థానిక మేరు సంఘాలకే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. , డివిజన్ అధ్యక్షుడు గా మాడిశెట్టి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గా ఓదెల ప్రభాకర్ , కోశాధికారి గా ఓదెల రమాదేవి , ఉపాధ్యక్షులు గా గూడూరు మధుసూదన్,ఓదెల రవి,రాయబారపు విజేందర్, గూడూరు పూర్ణచెందర్,గూడూరు రాజేష్, కార్యదర్శులు...గా గూడూరు విజయ,రామగిరి శంకర్,మాడిశెట్టి సత్యనారాయణ,గూడూరు సత్యనారాయణ, ఓదెల రాజేష్, నిర్వాహక కార్యదర్శులు గా ఓదెల రవి ,రాయబారపు లత,గూడూరు శ్వేత, రామగిరి లలిత సోమ లక్ష్మీ ,పద్మ , తదితరులు పాల్గొన్నారు

## 145వ బూత్ లో బీజేపి ఇంటింటి ప్రచారం

వాయిస్ టూడే ( వరంగల్) గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 36వ డివిజన్ 145 బూత్ లో మహాజన్ సంపర్క్ అభియాన్లో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు గుంతలు కృష్ణ ఆధ్వర్యంలో బిజెపి ఇంటింటి ప్రచారాన్ని ఆదివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పరిపాలనలో వారు తీసుకొచ్చిన సంస్కరణలు ,సంక్షేమ పథకాలు పరిపాలనలో తీసుకున్న అంశాలు సంబంధించిన పుస్తకాన్ని ప్రతి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, అపురూప సాయి,మడ్లపల్లి నరేష్, గుగులోతు సురేష్, మాణిక్ రౌతు పాపయ్య జోగు రాజేంద్రప్రసాద్, జోగు మధుకర్, ఆకారపు శేకర్, పులి చేరు ఉపేందర్, శ్రీరామోజు మోహనా చారి, మాడిశెట్టి రాజేష్, ఎలిమే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్స్ జాతీయ సంఘ నేత అంబటి మృతి పట్ల "పెన్" దిగ్భ్రాంతి



విజయవాడ, జూన్ 25: జర్నలిస్ట్స్ జాతీయ సంఘ నేత అంబటి ఆంజనేయులు హఠన్మరణం పట్ల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. గత వారం రోజులుగా స్థానిక ప్రముఖ గుండె నిపుణుల వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం రాత్రి తుదిశ్వాస వదిలారు. జర్నలిస్ట్స్ సంఘ నేతగా అనేక ఉద్యమాలకు కీలక పాత్ర పోషిస్తున్న అంబటి మృతి పాత్రికేయ లోకానికి లోకానికి తీరని లోటని "పెన్" రాష్ట్ర సంఘ నేతలు పేర్కొన్నారు. ఆయన పవిత్రాత్మకు చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్నీయాలని అంబటిఆంజనేయులు మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. దివంగత నేత అంబటి మృతి పట్ల సంతాపం తెలిపిన "పెన్" నాయకుల్లో బడే ప్రభాకర్, బండ్రెడ్డి కిషోర్ కుమార్,సింహాద్రి కృష్ణ ప్రసాద్,ఘంటా విజయకుమార్, జీఎస్ఎస్ రాజు, టీవీ రంగారావు, తాడి రంగారావు,జూనూతుల శివరామ్, బద్దం సుమా ఉపేందర్, సామర్ల మల్లికార్జునరావు,ఆవాల దుర్గా ప్రసాద్, వర్మ,లేభాక నాగేశ్వరరావు, అప్పికట్ల శ్రీనివాస్ చిట్టిప్రోలు రామకృష్ణ, కొండవీటి సురేష్,తదితరులున్నారు.



## తేజస్విని మృతదేహానికి నేడు అంత్యక్రియలు

పటాన్ చెరు : లండన్లో హత్యకు గురైన తెలుగు యువతి తేజస్విని రెడ్డి(27) మృతదేహం హైదరాబాద్ కు చేరుకుంది. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లిలో ఆమె మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నార్త్ లండన్లోని వెంబ్లేలో ఈనెల 14న బ్రెజిల్కు చెందిన కెవిన్ (23) అనే యువకుడు తేజస్వినిపై కత్తితో దాడి చేసి చంపేశాడు. ఈ దాడిలో గాయపడిన మరో యువతి అఖిల ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

# గంగమ్మ తల్లి దయవల్ల పంటలు.. గ్రామాల్లో పుష్కలంగా సిరి సంపదలు

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు(వాయిస్ టుడే): జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో చెరువు వద్ద గంగమ్మ తల్లి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతరలో పాల్గొనేందుకు వెళ్లిన నీలం మధు ముదిరాజ్ కు జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఆయన జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమా అని ప్రతీ చెరువులోను గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ అక్కడినుంచి పంట పొలాలకు పారుతుందని తెలిపారు ఏ చెరువు చూసినా నిండుకుండలా గంగమ్మ గలగలలు వినిపిస్తున్నాయన్నారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకుని మరిన్ని సంక్షేమ పథకాలు పొందే విధంగా ప్రజలు ముందుకు రావాలన్నారు ఈసారి రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా బీఆర్ఎస్ కీలకంగా మారిందని దేశ రాజకీయాలను శాసించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులు వేస్తున్నారని అందరం ఆయన వెంటే ఉండి ప్రోత్సహించి మళ్లీ అధికారాన్ని అందించాలని ఆయన తెలిపారు. గంగమ్మ తల్లి నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆయన కోరినట్లు చెప్పారు,ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పులిమమిడి రాజు,గ్రామ మత్స్య శాఖ అధ్యక్షులు మహేష్, సాయి, శంకరయ్య , శ్రీశైలం, బాలేష్, లక్ష్మణ్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, NMR యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## రామచంద్రపురం పట్టణంలో గడపగడపకు బిజెపి

పటాన్ చెరు: రామచంద్రపురం పట్టణంలో గడపగడపకు బిజెపి నాలుగవ రోజు విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్తూ నరేంద్ర మోడీ యొక్క పథకాలను వివరిస్తు కరపత్రాలను అందజేశారు. అదేవిధంగా నరేంద్ర మోడీ యొక్క స్టిక్కర్లు డోర్ టు డోర్ అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ గౌరవాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రామచంద్రపురం పట్టణ ప్రధాన కార్యదర్శి బలరాం, 281భూత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, 252 భూత్ అధ్యక్షులు ఎస్ రాజు, కీ ఓటర్ ఇంచార్జ్ పెంట రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు నారాయణ బిజెపి నాయకులు నాగిరెడ్డి, రాంబాబు, యాది రెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, గోపాల్ రెడ్డి, బాబురావు, మురలీధర్ రెడ్డి, వీరాంజనేయులు, రమేష్, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేదార్నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్

పటాన్ చెరు: ఉత్తరాఖండ్ లో కురుస్తున్న భారీ వర్షాలు కేదార్నాథ్ యాత్రకు ఆటంకం కలిగిస్తున్నాయి. రానున్న రోజుల్లో వానలు మరింత తీవ్రం కానున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికతో యాత్రను తాత్కాలికంగా నిలిపివేసింది అక్కడి ప్రభుత్వం. ఇప్పటికే బయల్దేరి వెళ్తున్న యాత్రికులను సోయాగ వద్ద నిలిపివేశారు. వారు ఉండేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని %జవీ% పుష్కర్ సింగ్ ధామీ సూచించారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో బ్రహ్మాండమైన అభివృద్ధి

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్ (వాయిస్ టుడే) వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 38వ డివిజన్లో 49 లక్షల రూపాయలతో సిసి రోడ్లు మరియు డ్రైనేజిలు,20లక్షలతో స్మశానవాటికకు శంకుస్థాపన పనులకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తదనంతరం మాడిశెట్టి లక్ష్మీ నర్సయ్య స్మారక స్థూపం,హనుమాన్ వీధి ఖిలావరంగల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ... వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో ఈ నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని నేడు 38వ డివిజన్ లో సుమారు 70లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు ఈ నియోజకవర్గంలో 3800 కోట్లతో కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మునుపెన్నడు చూడని విధంగా ఓరుగల్లు తూర్పు అభివృద్ధి వడివడిగా అడుగులు వేస్తున్నామని అన్నారు. వాడవాడనా సిసి రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేసుకుంటున్నామని విద్య వైద్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందంజలో ఉందని పేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటు చేసుకున్నామని 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దసరాకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు నియోజకవర్గంలో ఏడు గురుకులాలు ఏర్పాటు చేసుకొని ఒక్కో విద్యార్థికి 1,20,000 రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ఈ నియోజకవర్గాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. తదనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య పరీక్షలు చేయించుకుని ఈ క్యాంపు ను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు,. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి కట్టమళ్లు, ఇనుముల మల్లేశం, బొల్లం కార్తీక్,గజ్జెల శ్యామ్,సులుగం అశోక్,తీగల శ్రీధర్,పోశాల రవి నల్లభీముల బిక్షపతి, మిట్టపెల్లి లక్ష్మి,దేవ రజిత తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఆత్మగౌరవ మహాధర్నా





హైదరాబాద్: చలో హైదరాబాద్ ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ వద్ద ఓగే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్నూరు కాపుల ఆత్మగౌరవ మహాధర్నా 300 మంది మున్నూరు కాపులతో ఒక్కరోజు నిరాహార దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తెలంగాణ లోని అన్ని జిల్లాల నుంచి మున్నూరు కాపులు తరలివచ్చారు, అదేవిధంగా మేడ్చల్ జిల్లా, కూకట్పల్లి నియోజకవర్గం నుంచి తెలంగాణ ఉద్యమకారులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి తేళ్ల హరికృష్ణ, కూకట్పల్లి నియోజకవర్గ అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, రాష్ట్ర సభ్యులు ఆకుల బాలకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, వేల్పుల శ్రీనివాసరావు, సుధాకర్, వేణు, చంద్రశేఖర్, మహేష్, వీరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమం జయప్రదం చేశారు, ఈ సందర్భంగా తేళ్ల హారి కృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపుల కు కావాల్సింది లక్ష రూపాయలు కాదు మాకు కావాల్సింది మున్నూరు కాపుల కార్పొరేషన్ ఈ కార్పొరేషన్ సాధించుకునే వరకు ఈ పోరాటాన్ని మేము సాగిస్తూనే ఉంటాము, అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు ప్రభుత్వ ప్రతినిధులకు, అధికారులకు మున్నూరు కాపు కార్పొరేషన్ కావాలని వినతి పత్రాలు ఆయా నియోజకవర్గాల, జిల్లాల మున్నూరు కాపు సభ్యులచే అందజేస్తున్నాము అని తెలియజేశారు, మున్నూరు కాపు కార్పొరేషన్, మున్నూరు కాపు బంధు, 23% ఉన్న మున్నూరు కాపులను బీసీడీ నుంచి బీసీఏ లోకి మార్చాలి, లేదా ప్రత్యేక 10% రిజర్వేషన్ పెంచాలి, మున్నూరు కాపు కులవృత్తులకు ఐదు లక్ష రూపాయలు కేటాయించాలి, ఏరువాక పౌర్ణమి పండుగను రైతుల పండుగ గుర్తించాలని, మున్నూరు కాపు పండించిన పంటను గిట్టుబాటు ధర కల్పించాలని, మున్నూరు కాపులకు శాసనసభలో నామినేటెడ్ పదవులతో పాటు 30%రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరు కాపు పేద విద్యార్థులకు ఉచిత విద్య వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.



## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించిన బిజెపి మహిళ లీడర్ కీర్తి రెడ్డి

హైదరాబాద్ జూన్ 25 (వాయిస్ టుడే) గోల్కొండ కోటలో కొలువై ఉన్న జగదాంబికా అమ్మవారికి నేడు తొలి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉండేలా చూడాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది. బోనాల కార్యక్రమంలో పెద్దఎత్తున నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఐక్యవేదిక సమావేశం

జూబ్లీహిల్స్ జోన్ 25 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం ఐక్యవేదిక సమావేశం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ నగర్ డివిజన్ ఎస్పిఆర్ హిల్స్ పిజెఆర్ గుడి ఆవరణలో ఆదివారం సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షులు శ్రీనివాసరాజు వడ్డెర సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదయ్య గొలుసుల ఎల్లయ్య నాగమణి వేముల వెంకటేష్ ఓర్సు మల్లయ్య . ముద్దంగుల శేఖర్ పల్లపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ వడ్డెర వడ్డెర కులస్తులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో వడ్డెర సంఘం భవనానికి ఒక ఎకరం స్థలం కు కేటాయించి కోటి రూపాయలు మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



## కొల్లూర్ గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానిక పేద ప్రజలకు 50 శాతం ఇవ్వాలి

### కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు(వాయిస్ టుడే) తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్స్ వద్ద నిర్వహించిన ప్రెస్ మీట్ లో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. మాట్లాడుతూ కొల్లూర్ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానిక పేద ప్రజలకు 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు, సీఎం కేసీఆర్ గారు కొల్లూర్ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఓపెనింగ్ కు విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ మయూరి రాజు గౌడ్, రాంసింగ్ నాయక్ కు ముందుగా అపాయింట్మెంట్ ఇచ్చి, పాసులు కూడా అందజేసినప్పటికీ సీఎం ని కలవనీయకుండ వారిని ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి అవమానించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కౌన్సిలర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, అశోక్, నర్సింగ్ రావు, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, కార్పొరేషన్ డివిజన్ ప్రెసిడెంట్స్ ఈశ్వర్ సింగ్, శ్రీనివాస్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్స్ ఎల్ రవీందర్, శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కౌన్సిలర్స్ రెడ్డి సరితా రెడ్డి, పావని రవీందర్, మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, నాయకులు శ్యామ్ రావు, వీరారెడ్డి, శ్రీహరి, యాదగిరి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్, వాజీద్, నవారి శ్రీనివాస్ రెడ్డి, తెల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి, తెల్లాపూర్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిబద్ధతతో పని చేస్తూ కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు పట్టణ పరిధిలోని సయ్యద్ హజ్రత్ మురాద్ అలీషా దర్గాలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు, చదర్ సమర్పణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇటీవల సీఎం కేసీఆర్ పటాన్చెరు డివిజన్ అభివృద్ధికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం స్థానిక మైనార్టీ నాయకులు, మత పెద్దలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు లియాకత్ అలీ, అజ్మత్, ఖాజా, వాజీద్ అలీ, అతీక్, మోయిన్, ఆశం, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.